
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 92 | ది.13-6-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- | ఎడిటర్ : వీర్ల శ్రీ రామ్ యాదవ్


## రేపటిలోగా శాఖలు కేటాయిస్తా: చంద్రబాబు



**అమరావతి, జూన్ 12 (వార్తాప్రభ) :** పరిపాలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. గతంలో తాను సీఎం(2014-19)గా ఉన్నప్పటి పరిస్థితి, ఆ తర్వాతి నుంచి ఇప్పటి వరకు ఉన్న పరిస్థితిని మంత్రులకు ఆయన వివరించారు. మంత్రుల అభీష్టాలు, వారి సమర్ధత మేరకు రేపటిలోగా శాఖలు కేటాయిస్తా అని బాబు స్పష్టం చేశారు. ఇచ్చిన శాఖకు పూర్తిస్థాయి న్యాయం చేయాల్సిన బాధ్యత మంత్రులదే అని చెప్పారు.





# చంద్రబాబు అనే నేను...

- ఏపీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు
- చంద్రబాబుతో ప్రమాణం చేయించిన గవర్నర్ అబ్దుల్ నజీర్
- అనంతరం చంద్రబాబును హత్తుకుని అభినందించిన ప్రధాని నరేంద్ర మోడీ
- ఆంధ్రప్రదేశ్ మంత్రిగా కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రమాణం
- చప్పట్లు, కేకలతో మార్మోగిన సభా ప్రాంగణం
- వేదికపైనే చిరంజీవికి పవన్ పాదాభివందనం





(ఇస్కా రాజేష్ బాబు)

**విజయవాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. అనంతరం మంత్రులతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్‌నాయుడు, చిరాగ్ పాసవాన్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు జాతీయ నాయకులు హాజరయ్యారు. సినీ ప్రముఖులు చిరంజీవి, రజనీకాంత్ దంపతులు, రామ్‌చరణ్ తదితరులు వచ్చారు.

**ముఖ్యమంత్రిగా 4వ సారి ప్రమాణస్వీకారం చేసిన టీడీపీ చీఫ్**

టీడీపీ అధినేత చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్... చంద్రబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. నారా చంద్రబాబు నాయుడు అనే... అంటూ బాబు ప్రమాణం కొనసాగింది. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని, భయం కానీ, పక్షపాతం కానీ, రాగద్వేషాలు కానీ లేకుండా రాజ్యాంగాన్ని, శాసనాలను అనుసరించి ప్రజలందరికి న్యాయం చేకూర్చుతానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అంటూ ప్రమాణం ఆచరించారు. అనంతరం చంద్రబాబును హత్తుకున్న ప్రధాని నరేంద్ర మోడీ అభినందించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ తదితరులు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

# పవన్ కళ్యాణ్ అనే నేను..



"కొణిదెల పవన్ కళ్యాణ్ అనే నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారత దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని, ఆంధ్రప్రదేశ్ మంత్రిగా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంత:కరణశుద్ధితో నిర్వహిస్తానని ప్రమాణం చేస్తున్నాను" అంటూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రమాణం చేశారు. ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రెటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ కేసరపల్లి సభావేదికపై పవన్ తో ప్రమాణం చేయించారు. కొణిదెల పవన్ కళ్యాణ్ అనే నేను..అంటూ పవన్ పలకగానే ఆయన అభిమానులు, జనసేన కార్యకర్తలు సంతోషం మిన్నంటింది. చప్పట్లు, కేకలతో సభా ప్రాంగణం మార్మోగిం ది. పవన్ ప్రమాణస్వీకారం చేస్తుండగా ఆయన సతీమణి అన్నా లెజనోవా, సోదరుడు చిరంజీవి ము-ఖాల్లో సంతోషం వెల్లివిరిసింది. ప్రమాణం పూర్తయ్యాక వేదికపై ఉన్న చంద్రబాబు దగ్గరికి వెళ్లిన పవన్ కళ్యాణ్ ఆయనతో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా పవన్ ను చంద్రబాబు అభినందించారు. ఆపై వేదికపై ఉన్న గవర్నర్, ఇతర ప్రముఖులకు ఆంధ్రప్రదేశ్ మంత్రి పవన్ కళ్యాణ్ నమస్కరించారు. సోదరుడు చిరంజీవికి పాదాభివందనం చేసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.



**మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పవన్‌కళ్యాణ్**

ఏపీ మంత్రిగా జనసేన అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారు. పవన్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో ప్రాంగణంలోని వారంతా లేచి చప్పట్లతో అభినందించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ గవర్నర్‌తో పాటు సీఎం చంద్రబాబుకు పవన్ ధన్యవాదాలు తెలిపారు.



శ్రద్ధాంజలి
శ్రీ కొండపల్లి ప్రసాదరావు గారు
మార్కెట్ కమిటీ రిటైర్డ్ వాచ్‌మెన్
రావివారిపాలెం, మోపిదేవి మండలం
మరణం: 01-06-2024
మా కుటుంబ ఉన్నతికై అహర్నిశలు కృషిచేసి మమ్ముల్ని ఉన్నతులుగా తీర్చిదిద్దిన మీ మరణం మాకు తీరనిలోటు. భువి నుండి దివికేగిన మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధిస్తూ...
భార్య : కొండపల్లి సోవమ్మ
కుమారుడు - కోడలు :
కొండపల్లి శ్రీనివాసరావు - ప్రమీలారాణి
ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, మోపిదేవి, ఆంధ్రప్రభ రిపోర్టర్, మోపిదేవి
కుమార్తెలు - అల్లుళ్ళు :
నిడుమోలు రాజేశ్వరి - వెంకటేశ్వరరావు
మోపిదేవి వెంకట నాగలక్ష్మి - రాఘవేంద్రరావు
మనుమలు & మనుమరాండ్రు : N.నగేష్ కుమార్ - శిరీష, N.సతీష్ కుమార్
M. జస్వంత్ సాయి, M. కార్తీక శ్రీజ, K. షణ్ముఖ శ్రీహిత్, K. జ్ఞాన శ్రీరామ్
పెద్దకర్మ : ది. 13-06-24న రావివారిపాలెంలోని మా స్వగృహమునందు జరుగును.


# కన్నుల పండువగా మంత్రుల ప్రమాణ స్వీకారం

- మెగా బ్రదర్స్‌తో ప్రధాని నరేంద్ర మోడీ సందడి.

ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రులు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా పూర్తయింది. జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్, చంద్రబాబు తనయుడు, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు, టీడీపీ సీనియర్ నేత అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్(జనసేన), పి.నారాయణ, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్(బీజేపీ), నిమ్మల రామానాయుడు, మహ్మద్ ఫరూఖ్, ఆనం రాంనారాయణరెడ్డి, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్ధసారథి, బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్(జనసేన), గుమ్మడి సంధ్యారాణి, బీసీ జనార్ధన్‌రెడ్డి, టీజీ భరత్, ఎస్ సవిత, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఒకరి తర్వాత ఒకరు మంత్రులుగా ప్రమాణం చేశారు. చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీతో పాటు కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, తమిళనాడు మాజీ సీఎం పన్నీరు సెల్వం, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీం కోర్టు మాజీ సీజే ఎన్వీ రమణ, చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, చంద్రబాబు వియ్యంకుడు నందమూరి బాలకృష్ణ, మూడు పార్టీల కీలక నేతలు హాజరయ్యారు. సినీ రంగం నుంచి చిరంజీవి, రజినీకాంత్, నారా ఫ్యామిలీ, మెగా ఫ్యామిలీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మెగా బ్రదర్స్‌తో మోడీ సందడి :** ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిశాక మంత్రులతో చంద్రబాబు నాయుడు గ్రూప్ ఫొటో దిగారు. ఆ తర్వాత తన దగ్గరకు వచ్చిన పవన్‌ను ప్రత్యేకంగా అభినందించారు ప్రధాని మోదీ. కాస్త దూరంలో

- 2లో

## చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా విదేశీ ప్రతినిధులు



**గన్నవరం,జూన్ 12 (వార్తాప్రభ) :** ఏపీ సీఎం చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమానికి విదేశీ అతిథులు హాజరయ్యారు. వివిధ దేశాల తరపున కాన్సలేట్ ప్రతినిధులు వచ్చారు. వీరిలో సింగపూర్, అమెరికా, జపాన్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ తదితర దేశాల ప్రతినిధులు ఉన్నారు. నవ్యాంధ్రలో నవశకం సారధ్య బాధ్యతలు తీసుకున్న చంద్రబాబుపై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారు. పెట్టుబడులు తీసుకొచ్చి, పరిశ్రమల స్థాపనతో రాష్ట్రంలో ఉద్యోగ కల్పన చేస్తారని యువత గంపెడాశలు పెట్టుకుంది. దీంతో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సమయం నుంచి, ప్రజల కోసమే తాను శ్రమిస్తానని బాబు ప్రకటించడం కూడా ప్రజల్లో విస్తృత చర్చకు దారితీస్తోంది. ఈ క్రమంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర

- 2లో


శుభాకాంక్షలు

అభివృద్ధి ప్రదాత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగో సారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా హృదయ పూర్వక శుభాభినందనలు
గ్రామపంచాయతీ
బాపులపాడు, కృష్ణాజిల్లా

## వార్తాప్రభ - పంచాంగం

**గురువారము 13-6-2024**

1946 క్రోధి

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

జ్యేష్ఠ మాసం

శుక్ల పక్షము, గ్రీష్మ ఋతువు

**గురువారము, జూన్ 13, 2024**

**రాహుకాలం** - 13:55 నుండి 15:34 వరకు
**యమగండం** - 05:42 నుండి 07:20 వరకు
**అమృత ఘడియలు** - 21:57 నుండి 23:45 వరకు
**దుర్ముహూర్తం** - 09:53 నుండి 10:45 వరకు
**తిథి** - సప్తమి 21:34 వరకు
**నక్షత్రం** - పుబ్బ 05:08 వరకు

## వార్తాప్రభ - రాశిఫలాలు




ఈ నేపథ్యంలో ద్వాదశ రాశుల వారికి ఎలాంటి ఫలితాలు రానున్నాయంటే...

**మేష రాశి ఫలితాలు..**ఈ రాశి వారిలో వ్యాపారులు వ్యాపారానికి సంబంధించి ప్రయాణం చేయాల్సి వస్తే లాభదాయకంగా ఉంటుంది. ఈరోజు కుటుంబ సంబంధాలలో రిఫ్రెష్ రోజుగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామి నుండి కూడా గౌరవాన్ని పొందుతారు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ జీవితంలో గృహ అవసరాల కోసం ఏదైనా కొనుగోలు చేయొచ్చు. మీ వైవాహిక జీవితంలో కూడా మీరు సుఖంగా ఉంటారు. ఉద్యోగులకు కార్యాలయంలో అదనపు పనిభారం పెరిగే అవకాశం ఉంది.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు రాజకీయాల్లో ఉండే వారికి కొన్ని అడ్డంకులు రావొచ్చు. ఈ కారణంగా మీ మనస్సులో కొంత విచారంగా ఉంటుంది. మీ సోదరులు, సోదరీమణులతో మంచి సమయాన్ని గడుపుతారు. ఇది మీకు సంతోషంగా ఉంటుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారిలో వ్యాపారులకు మంచి లాభాలొచ్చే అవకాశాలున్నాయి. మీ భవిష్యత్తు పునాది బలంగా ఉంటుంది. ఇది మీ ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తుంది. పెట్టుబడిదారులకు సమయం లాభదాయకంగా ఉంటుంది. మీకు సమయం యొక్క పూర్తి మద్దతు లభిస్తుంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మిశ్రమ ఫలితాలొస్తాయి. ఈ రాశి వారిలో విద్యార్థులు చాలా కష్టపడాలి. మీరు కష్టపడి పని చేస్తే మంచి విజయం లభిస్తుంది. మరోవైపు అశుభ వార్తల కారణంగా ఖర్చులు కూడా పెరుగుతాయి. సామాజిక సేవ చేయడం వల్ల సమాజంలో క్లీన్ ఇమేజ్ ఏర్పడుతుంది.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పాత అప్పుల నుంచి విముక్తి పొందుతారు. సామాజిక కార్యక్రమాలకు సంబంధించిన ప్రయాణాలకు బలమైన అవకాశం ఉంది. మీరు చేసిన పనికి గౌరవం, ప్రతిష్ట పొందుతారు. బంధువులతో సంబంధాలు కూడా ఈరోజు మెరుగుపడతాయి.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా రంగాల్లో తండ్రి మద్దతు పొందుతారు. ఈ కారణంగా మీ గురించి గర్వపడతారు. ప్రభుత్వం వైపు నుంచి కొత్త పథకం పనులు లాభిస్తాయి. మీ ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగుపడుతుంది. ఈరోజు మీరు లావాదేవీల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ ప్రేమ జీవితంలో సంతోషంగా ఉంటారు. ఇది మీ జీవిత భాగస్వామిని మీకు దగ్గర చేస్తుంది. మీరు స్నేహితులతో కూడా మధురమైన సమయాన్ని గడుపుతారు. మీరు సాయంత్రం భగవంతుని సన్నిధిలో గడుపుతారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు సానుకూల ఫలితాలను పొందుతారు. కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి సమయం అనుకూలంగా ఉంటుంది. క్రయ, విక్రయాలలో నిమగ్నమైన వ్యాపారస్తులు లాభపడతారు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. మీరు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఉండాలి. వ్యాపారులకు ఈరోజు ఆకస్మిక లాభాలు వచ్చే అవకాశం ఉంది. మీ సోదరులు, సోదరీమణుల సహాయంతో, మీ పనులన్నీ పూర్తవుతాయి.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో రాజకీయాల్లో ఉండే వారికి మంచి ఫలితాలొస్తాయి. మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటే, ముందుగా ప్రతిదీ తనిఖీ చేయాలి. ఈరోజు, మీ మాటతీరు మీ ప్రతిష్టకు హాని కలిగిస్తుంది. ఈరోజు తల్లితో విభేదాలు వచ్చే అవకాశం ఉంది.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు పిల్లల నుంచి కొన్ని ప్రయోజనాలు లభించే అవకాశం ఉంది. మీ మనసులో సంతోషంగా ఉంటుంది. పరిచయస్తుల ద్వారా వ్యాపారంలో కొత్త ఒప్పందం ఖరారవుతాయి. విద్యార్థులు వారి ఉపాధ్యాయులు, సహవిద్యార్థుల నుండి పూర్తి మద్దతు లభిస్తుంది.

## జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పించాలి



**విస్సన్నపేట,జూన్ 12 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల నుండి నిరంతరం సమాచారాన్ని ప్రజలకు అందించే జర్నలిస్టుల జీవితాలకు భరోసా కల్పించే లక్ష్యంగా 25 లక్షలు బీమా సౌకర్యాన్ని కల్పించాలని సూర్యుడు స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజర్ సర్వేశ్వరరావు ఆడెపు విజ్ఞప్తి చేశారు. కాకులు దూరని కారడివి సీమలు దూరని చిట్ట అడవిలలో సైతం ఎండనక వాననక చలి అనక డిగ్రీలు పూర్తి చేసి ఉద్యోగాలు రాక ఏజ్ బార్ అయ్యి సంసారం అనే సాగరాన్ని నిరంతరం ఈదుతూ ముందుకు వెళుతున్న జర్నలిస్టులకు ఏ సమయంలో ఎటు నుంచి ప్రమాదం వాటిల్లుతుందో తెలియని పరిస్థితి అధిగమించేందుకు ప్రభుత్వం బీమా సౌకర్యాన్ని కల్పిస్తే వారి కుటుంబానికి కొండంత అండగా ఉంటుందని వినమ్రతతో తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా విదేశీ ప్రతినిధులు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సినీ ప్రముఖులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. అయితే, చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి దేశంలోని నేతలే కాకుండా, విదేశీ ప్రతినిధులు కూడా హాజరు కావడం ఆసక్తిగా మారింది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన అనంతరం అమరావతికి పూర్వవైభవం రానున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఆయా దేశాలు పెట్టుబడులు పెట్టాలని చూస్తున్నాయనే సంకేతాలు వ్యక్తమవుతున్నాయి. అందుకు తగ్గట్లుగా ఆయా దేశాలు వారి వారి ప్రతినిధులను ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పంపించాయి. వివిధ దేశాల తరఫున కాన్సుల్ ప్రతినిధులు వచ్చారు. వీరిలో సింగపూర్, అమెరికా, జపాన్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ తదితర దేశాల ప్రతినిధులు మిస్టర్ ఎడ్గార్ పాంగ్ (సింగపూర్ కాన్సుల్ జనరల్, చెన్నై), శ్రీమతి సిలై జకీ. (ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్),మిస్టర్ చాంగ్ న్యున్ కిమ్. (రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్, చెన్నై), టకహషి మునియో , (జపాన్ కాన్సుల్ జనరల్, చెన్నై),గారెత్ విన్ ఒవెన్ (బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్, హైదరాబాద్),థియర్రీ బెర్తలాట్ (ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్, బెంగళూరు), మహ్మద్ అరిఫుర్ రెహమాన్ (బంగ్లాదేశ్ డిప్యూటీ కాన్సుల్ జనరల్, చెన్నై), మిస్టర్ ఈవౌట్ డి విట్, కాన్సులేట్ జనరల్ ఆఫ్ నెదర్లాండ్స్, జెన్నిఫర్ అడ్రియానా లార్సన్ (యూఎస్ కాన్సుల్ జనరల్, హైదరాబాద్), సెంథిల్ తొండమాన్ ( గవర్నర్, ఈస్టర్న్ ప్రావిన్స్, శ్రీలంక), ఇవోట్ డెవిత్ (నెదర్లాండ్స్ కాన్సుల్ జనరల్, ముంబయి)లు ఉన్నారు.

## నూతన ప్రభుత్వం ఏర్పాటుపై మునిసిపల్ ఉద్యోగుల సంబరాలు



**కాకినాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా కాకినాడ నగరపాలక సంస్థ ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చారు. బుధవారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మునిసిపల్ ఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం పిఆర్సీ,బకాయిలు, సకాలంలో వేతనాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు జాన్ పాల్, శ్రీధర్, అయోధ్యరాం, రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం

- కాకినాడలో సుబ్బు సంబరాలు



**కాకినాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** నారా చంద్రబాబు నాయుడు నాలుగవ పర్యాయం ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం జరిగిన సందర్భంగా నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ప్రధాన కార్యాలయంలో భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు,ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు. ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక సుబ్బు కాకినాడ అధ్యక్షులు బత్తుల సూర్య ప్రసాద్ తదితరులు ఎన్టీఆర్, వంగవీటి రంగా చిత్రపటాలకు పూలమాలలు నివాళులర్పించారు. బాణసంచా కాల్చారు. ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, కాకినాడ ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల ప్రసాద్ ఏర్పర్చిన భోజనాలను అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజీ 743వ రోజు పేదలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సుబ్బు మాట్లాడుతూ దార్శనికుడు చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారంతో దేశమంతటా పండుగ వాతావరణం నెలకొందన్నారు. విజనరీ కల్గిన చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. నారా లోకేష్, టిడి జనార్థన్, వనమాడి కొండబాబు,గుణ్ణం చంద్రమౌళి,తెదేపా నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడపా జగదీష్,రాయవరపు సతీష్ చంద్ర, పాలిక ప్రసాద్,కర్రి రోహన్,కర్రి వీరబాబు,మండపాక నాగబాబు,మండపాక సాయి, ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వాలి

- యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జె తిరుపతి



**విస్సన్నపేట,జూన్ 12 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హిందూపూర్ ఎం ఎల్ ఏ నందమూరి బాలకృష్ణ కు యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి శుభాకాంక్షలు తెలిపారు. మే 13న జరిగిన ఎన్డీఏ తెలుగు దేశం, బీజేపీ, జన సేన పార్టీల కూటమి 161 అసెంబ్లీ స్థానాలు గెలుచుకొని కనీవినీ ఎరుగని విధంగా చరిత్ర సృష్టించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ఆయన అభినందించారు. మూడుసార్లు హిందూపురం నుండి ఎం ఎల్ ఏ గా గెలిచి, కూటమి విజయం సాధించడానికి ఎంతో కృషి చేసిన యువరత్న నందమూరి బాలకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వాలి అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఆయన విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు వారసులకు సముచిత స్థానం కల్పించాలి అని వినమ్రతతో తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన పార్టీ అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కు మంగళగిరి ఎం ఎల్ ఏ నారా లోకేష్ బి జె పి రాష్ట్ర అధ్యక్షురాలు (ఎం పి ) దగ్గుబాటి పురంధేశ్వరికి, ఎన్ డి ఏ కూటమి గెలుపు కోసం కృషి చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఆంధ్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అమరావతి రాజధానిగా 4వ సారి ముఖ్యమంత్రి అవ్వడం రాష్ట్రానికి శుభపరిణామమని ఆయన అన్నారు.

## తపసిపూడి పంచాయతీ లో అంగన్వాడి బడిబాట



**మచిలీపట్నం,జూన్ 12 (వార్తాప్రభ) :** మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూపర్ వైజర్ లక్ష్మి అన్నారు. బందరు మండలం తపసిపూడి పంచాయితీ పరిధిలో బుధవారం బడిబాట గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ బందరు ప్రాజెక్టు తాళ్లపాలెం సెక్టార్ పరిధిలోని తపసిపూడి మంగినపూడి గోపువాని పాలెం గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో లక్ష్మి మాట్లాడుతూ పలు అంశాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అలాగే ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ చేయించారు. అంగన్వాడి పూర్తి చేస్తున్న పిల్లలకు ఫ్రీ స్కూల్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గర్భవతులు బాలింతలు ఇతర తల్లులు పిల్లలతో పాటు అంగన్వాడీ కార్యకర్తలు నాగమణి అమలలక్ష్మికుమారి మేరీ పద్మ ఏ ఎన్ ఎం యామిని ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మనోహర్ కు ఎమ్మెల్యే నానాజీ అభినందనలు





**కాకినాడ రూరల్,జూన్ 12 (వార్తాప్రభ) :** రాష్ట్ర మంత్రి వర్గంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాదెండ్ల మనోహర్ కు కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ పుష్పగుచ్ఛం,దుశ్శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మెగా బ్రదర్స్‌తో ప్రధాని నరేంద్ర మోడీ సందడి.

(మొదటి పేజీ తరువాయి)



ఉన్న ఆయన సోదరుడు చిరంజీవి దగ్గరకు తీసుకొచ్చి.. ఇద్దరి చేతులు పైకి ఎత్తి అభివాదం చేశారు. ఆ తర్వాత ఇద్దరికి దగ్గరకు తీసుకుని కాసేపు ప్రత్యేకంగా మాట్లాడారు.

**తమిళిసైకి షా వార్నింగ్ :** చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమం వేదికగా ఆసక్తికరమైన ఘటన ఒకటి చోటు చేసుకుంది. బీజేపీ అ?గ్రనేత, కేంద్ర మంత్రి అమిత్ షా ఆ పార్టీ తమిళనాడు నేత తమిళిసైని దగ్గరకు పిలిచి మరీ ఏదో సీరియస్‌గా మాట్లాడారు. తమిళనాడులో ప్రస్తుతం నెలకొన్న రాజకీయంపైనే ఆయన అంత సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చి ఉంటున్నారని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

## పార్థసారథి కి మంత్రి పదవి.... తెలుగు తమ్ముళ్లు సంబరాలు

- నూజివీడు దశ పార్థసారథి సారధ్యంలో మారబోతోంది: స్థానిక ప్రజలు
- నూజివీడులో తెలుగు తమ్ముళ్లు సంబరాలు.







**నూజివీడు,జూన్ 12 (వార్తాప్రభ) :** నూజివీడు నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. పెనమలూరు నుండి నూజివీడుకు వచ్చిన కొలుసు పార్థసారథి కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరఫున నూజివీడు అసెంబ్లీ బరిలో నిలిచి, సుమారు 13 వేల ఓట్ల మెజారిటీతో తన ప్రత్యర్థి వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పై గెలుపొందారు. అదేవిధంగా పెనమలూరు నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఒకసారి, వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలుపొందిన పార్థసారథి, నాలుగోసారి నూజివీడు నుండి కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచి టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైసిపి పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే పై ఉన్న వ్యతిరేకత, టిడిపి పై ఉన్న సానుకూల పవనాలు పార్థసారథిని విజేతగా నిలిపాయి. నూజివీడు నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు భావించినట్లుగానే పార్థసారథికి కూటమి ప్రభుత్వంలో నూతనంగా ఏర్పడిన మంత్రివర్గంలో టిడిపి నుండి ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి చోటు సంపాదించారు. అశేష సంఖ్యలో టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు నాయకులు హాజరు కాగా, భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, తదితర హేమాహేమీలు వేదికపై ఉండగా పార్థసారథి మూడోసారి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నూజివీడులో పార్థసారథి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సన్నివేశాన్ని వేలాదిమంది ప్రజలు పెద్ద స్క్రీన్ పై వీక్షించారు. టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసుకుని తెలుగు తమ్ముళ్లు తమ అభిమానాన్ని చాటుకున్నారు. నూజివీడు కు మంచి రోజులు వచ్చాయని, రానున్న రోజుల్లో పార్థసారథి సారథ్యంలో నూజివీడు తప్పక అభివృద్ధి సాధిస్తుందని, స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర క్యాబినెట్లో స్థానం సంపాదించుకున్న కొలుసు పార్థసారధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ శాఖ కేటాయిస్తారో అని నూజివీడు ప్రజలు, తెలుగు తమ్ముళ్లు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ నూజివీడు దశ పార్థసారథి సారధ్యంలో తిరగబోతుందని జోరుగా ప్రచారం జరుగుతుంది.

## నేషనల్ సిల్క్ ఎక్స్ పో ప్రారంభం



**కాకినాడ, జూన్ 12 (వార్తాప్రభ) :** సహజసిద్ధ నార, పట్టు వస్త్రాల ప్రదర్శన పేరుతో ఈ నెల 12 నుంచి 17వ తేదీవరకు ఎగ్జిబిషన్ ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కోసురి వారివీధిలోని ఎస్ఆర్ఎంటి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనలో మొత్తం 40స్టాళ్లు ఏర్పాటు చేశామని, ప్రతీరోజు ఉదయం 11గంటల నుంచి రాత్రి 9గంటల వరకు అమ్మకాలు సాగుతాయన్నారు. ఆధునిక వివాహ కలెక్షన్లతోపాటు శ్రేష్టమైన పట్టు ఉత్పత్తిదారులచే దేశం నలుమూలలకు చెందిన కళాకారులు రూపొందించిన బెనారస్, జంధానిసిల్క్, కంజీవరం, బగల్పూర్ సిల్క్, బందిని, హ్యాండ్ కలంకారీ, రాజస్థాని ప్రింట్, డిజైనరీ కుర్తిలు, డ్రస్ మెటీరియల్స్ సరసమైన ధరలకు అందుబాటులో లభిస్తాయని, నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీటితోపాటు పాత పట్టు చీరలు, జరీ చీరలు కొనుగోలు చేసే కౌంటర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

## వైసీపీ మాజీ నేతలిద్దరికి మంత్రి పదవులు



**అమరావతి,జూన్ 12 (వార్తాప్రభ) :** ఎన్నికల ముందు వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారిలో ఇద్దరు నేతలు మాత్రమే చంద్రబాబు కేబినెట్లో చోటు దక్కించుకున్నారు. కొలుసు పార్థసారథి (నూజివీడు), ఆనం రామనారాయణ రెడ్డి (ఆత్మకూరు) మంత్రివర్గంలో స్థానం సంపాదించుకున్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి (నెల్లూరు రూరల్), వసంత వెంకట కృష్ణ ప్రసాద్ (మైలవరం), కోనేటి ఆదిమూలం (సత్యవేడు), గుమ్మనూరి జయరాం (గుంతకల్లు)కు అవకాశం దక్కలేదు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులకు నాంపల్లి కోర్టులో చుక్కెదురు

**తెలంగాణ,జూన్ 12 (వార్తాప్రభ) :** తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులు భుజంగరావు, తిరుపతన్నలకు నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. వారి బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం బుధవారం కొట్టివేసింది. తమను రాజకీయ దురుద్దేశంతో అరెస్ట్ చేశారని, తమపై ఎలాంటి సాక్ష్యాలు లేవని పిటిషనర్లు భుజంగరావు, తిరుపతన్నల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. అయితే, ఛార్జిషీట్ దాఖలు చేశామని, మరింత విచారించాల్సి ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. కాబట్టి వారికి బెయిల్ ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ బెయిల్ పిటిషన్లపై మంగళవారం వాదనలు పూర్తయ్యాయి. నాంపల్లి కోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. ఈరోజు న్యాయమూర్తి వారి పిటిషన్లను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేశారు.



ఎన్డీఏ కూటమి ప్రమాణస్వీకారానికి అతిథిగా విచ్చేసిన కేంద్ర హోం శాఖ మాత్యులు అమిత్ షా కి గన్నవరం విమానాశ్రయం లో ఘనస్వాగతం పలికిన బిజెపి కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్
-గన్నవరం,జూన్ 12 (వార్తాప్రభ) :

# ప్రభుత్వ పాఠశాలలు పిల్లల బంగారు భవిష్యత్ కి బాట...

## -మేయర్ దొంతగాని కోటేష్ గౌడ్





**జవహార్ నగర్,జూన్,12:(వార్తా ప్రభ)** జవహార్ నగర్ మున్సిపల్ పరిధిలో పలు జిల్లా పరిషత్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను జవహార్ నగర్ మేయర్ సందర్శించారు.. బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న జవహార్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ మరియు యూనిఫాంలను విద్యార్థిని విద్యార్థులకు అందజేసి ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లాల్సిందిగా వారు కోరుతూ పిల్లల బంగారు భవిష్యత్తుకు చదువులలో రాణించాలని కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గండి రామచందర్,గొడుగు వేణు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజాముద్దీన్, నాగరాజు గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు లక్ష్యానికి చేరువలో మంచిర్యాల జిల్లా

## – జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

**మంచిర్యాల జూన్ 12,( వార్త ప్రభ ప్రతినిధి):**: ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి కొనుగోలు చేసేందుకు నిర్దేశించిన లక్ష్యానికి చేరువలో ఉన్నామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 286 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకు జిల్లాలో 24 వేల 532 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 55 వేల 330 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి చేసి 263 కోట్ల 53 లక్షల రూపాయలు సంబంధిత రైతు ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 1 లక్షా 55 వేల 330 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని, 1 లక్ష 39 వేల 43 మెట్రిక్ టన్నుల ధాన్యం, 23 వేల 650 మంది రైతుల వివరాలు ట్యాబ్లలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌకర్యార్థం మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం తరలించేందుకు అవసరమైన గన్నీ సంచులు, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం తడవకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. రైతుల వద్ద నుండి నిబంధనల మేరకు ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వరిధాన్యంను ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు కేటాయించిన మేరకు తరలించడం జరుగుతుందని తెలిపారు.

# విచారణపై పరిష్కారం వచ్చిన తరువాత సభ్యత్వానికి అవకాశం

## – జిల్లా మత్స్యశాఖ అధికారి డి.సత్యనారాయణ

**మంచిర్యాల, జూన్ 12,( వార్త ప్రభ ప్రతినిధి):** జిల్లాలోని చెన్నూర్ పెద్ద చెరువులో సభ్యత్వం విషయంలో హైకోర్టు నందు ఉన్న విచారణపై పరిష్కారం వచ్చిన తరువాత సభ్యత్వానికి అవకాశం కల్పించడం జరుగుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి డి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గడ్డం వివేకానందతో జరిగిన సమావేశంలో చెన్నూర్ పెద్ద చెరువులో చేపల వేట విషయంలో ముదిరాజ్, గంగపుత్రుల మధ్య కొనసాగుతున్న సమస్యలో హైకోర్టులో కొనసాగుతున్న విచారణపై పరిష్కారం వచ్చిన తరువాత చెరువు శిఖం ఆధారంగా ముదిరాజ్లకు సభ్యత్వం కల్పించేందుకు అవకాశం ఉంటుందని వివరించడం జరిగిందని తెలిపారు.

# రహదారి పనులు నాణ్యతతో చేపట్టాలి

## అవసరమైన ప్రాంతాల్లో ఎగ్జిట్, ఎంట్రీలు ఏర్పాటు చేయాలి

## ఎన్‌హెచ్ఏఐ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

**ఖమ్మం,జూన్ 12,( వార్త ప్రభ ప్రతినిధి):**రహదారుల పనుల్లో వేగం పెంచి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఖమ్మం నగరంలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ అధికారులతో ఖమ్మం%–%దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్%–%365బిజి) మరియు ఖమ్మం%–%అశ్వారావుపేట రోడ్డు పనుల పురోగతిపై సమీక్ష మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కల్లూరు నుండి మధిర రోడ్డు దగ్గర, ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర మరియు వేంసూరు నుండి సత్తుపల్లి రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కి సూచించారు. అదే విధంగా కల్లూరు నుండి మధిర రోడ్డు దగ్గర ఇప్పటికే జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ వారు అనుమతి ఇచ్చారని, ఆ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సత్తుపల్లి వేంసూర్ రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లుకు కూడా అనుమతివ్వాలని సూచించారు. ఈ సమస్యను సైతం త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. ఖమ్మం పట్టణంలోకి ప్రవేశించేందుకు ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లు, సర్వీస్ రోడ్లు గురించి అధికారులకు పలు రకాల సూచనలు చేశారు. వీటన్నింటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సైట్ పరిస్థితుల ప్రకారం సర్వే చేసి సాంకేతిక నివేదిక అందజేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు వివరణ ఇచ్చారు. ఖమ్మం–అశ్వారావుపేట రోడ్డు ఎన్‌హెచ్–365బిబి ఏర్పడిన గుంటలను తక్షణమే పూడ్చి ఆ సమస్యలను పరిష్కరించాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైతే సమస్యలు పరిష్కారానికి కొన్ని ఇబ్బందులు ఏర్పడతాయని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి నాణ్యత ప్రమాణాలు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఘనంగా గొట్టిముక్కల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు




**కూకట్ పల్లి, జూన్ 12(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భాగ్యనగర్ కాలనీలోని కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జి.వి.ఆర్ సేన మరియు అభిమానులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జి.వి.ఆర్ సేన సభ్యులు మాట్లాడుతూ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సుదర్శన్ మేకల, వలకొండ ప్రభాకర్ రావు,ఎలీషాం, గజ్జెల శివ,హైతబాధ సాయికరణ్, రవికాంత్, సైదులు, అనిల్, నరసింహ,పి.సాయిరామ్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయండి

## ◆ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,జూన్ 12 (వార్తాప్రభ)**:కొండాపూర్,గచ్చిబౌలి, శేరిలింగంపల్లి,మాదాపూర్, మియాపూర్,హఫీజ్ పేట్, చందానగర్,భారతి నగర్ డివిజన్ ల పరిధిలోని కాలనీలలో గల పలు సమస్యలు మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి సమీక్షా సమావేశం జరిపిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజావసరాల దృష్ట్యా కాలనీ లలో నెలకొన్న రోడ్డు సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా పరిగణలోకి తీసుకోని త్వరిత గతిన పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని,పనులలో వేగం పెంచాలని అలసత్వం ప్రదర్శించకూడదని,పెండింగ్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని,అవసరం ఉన్న చోట కొత్త ప్రతిపాదనలు తీసుకోవాలని,వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా ఉండలని,వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండలని, మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని,అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు,కాలనీలలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను త్వరితగతిన వేయాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండి,క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా పని చేయాలని, అన్ని కాలనీ లను సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పని చేయాలని, కాలనీ లలో చేపడుతున్న పనులలో వేగం పెంచాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ శ్రీనివాస్,ఈఈ కేవీఎస్ రాజు,డీఈ రమేష్,డీఈ దుర్గాప్రసాద్,డీఈ స్రవంతి , డీఈ రమేష్,డీఈ విశాలాక్షి, ఏఈ సునీల్ ,ఏఈ జగదీష్, ఏఈ ప్రశాంత్, ఏఈ ప్రతాప్,ఏఈ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 15న బిసి మహా ధర్నా జయప్రదం చేయండి.

## – బీసీ నేత భేరి రామ్ చందర్ యాదవ్




**హైదరాబాద్, జూన్ 12,( వార్త ప్రభ ప్రతినిధి):** బీసీ జనసభ ఉద్యమకారుడైన రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో 15వ తేదీ నాడు ఇందిరా పార్క్ వద్ద బీసీ మహా ధర్నా కార్యక్రమానికి హెచ్ యు బిసి స్టూడెంట్స్ యూనియన్ మద్దతు.ఈరోజు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి లోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ బీసీ స్టూడెంట్స్ యూనియన్ కార్యాలయం వద్ద వాల్ పోస్టర్స్ ధర్నా కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ముఖ్యంగా సెంట్రల్ బిసి ఆర్గనైజేషన్ స్టూడెంట్స్ నాయకులు కిరణ్ కుమార్ మొదటగా మాట్లాడుతూ రాజారామ్ యాదవ్ ధర్నాకు పూర్తి మద్దతు తెలుపుతూ అదే రకంగా బీసీ కులగణన జరగాలని లోకల్ బాడీస్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరడం జరిగింది. బీసీ ముఖ్య నాయకుడు ముదిరాజ్ మహాసభ స్టూడెంట్స్ అధ్యక్షుడు శివకుమార్, స్టూడెంట్స్ తో పాటు శేరిలింగంపల్లి ప్రాంతంలో నివసించే బీసీలందరూ పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీల రిజర్వేషన్ తో పాటు అధికారంలో మన భాగస్వామ్యం ఉండాలని జనగణన చేయాలని కోరారు. బీసీ ఐక్యవేదిక స్టూడెంట్స్ అధ్యక్షుడు జేఏసీ చైర్మన్ శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానం చేసిన విధంగా కులగణన తోపాటు మేమెంతో మాకు అంత దామాషా పద్ధతిన రిజర్వేషన్స్ 42 శాతం కల్పించాలని బీసీ లందరూ విద్యార్థులు ఈ ప్రాంతీయ బిసి నాయకులు మరియు బీసీ ఉద్యోగులు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని శ్రీ రామ్ యాదవ్ కోరారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తమ సందేశంలో ఉద్యమకారుడు కాంటెస్ట్ ఎమ్మెల్యే రాజారాం యాదవ్ ధర్నాకు పూర్తి మద్దతు తెలుపుతూ అదేవిధంగా సెంట్రల్ యూనివర్సిటీ కాకుండా అన్ని యూనివర్సిటీల విద్యార్థులు ఉద్యోగులు మరియు హైదరాబాద్ పట్టణం నుండి ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్టూడెంట్స్ యూనియన్ కార్యదర్శి రవి మాట్లాడుతూ రాజారాం యాదవ్ చేసే ఈ ధర్నాకు పూర్తి మద్దతు తెలుపుతూ హెచ్ సి యు నుండి మేము అందరు పాల్గొని విజయవంతం చేస్తామని చెప్పడం జరిగింది. ఆఖరుగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు మరియు ఉమ్మడి రెండు తెలుగు రాష్ట్రాల చైర్మన్ అయిన బేరి రామచందర్ యాదవ్ సందేశమిస్తూ రాజారామ్ యాదవ్ చేపట్టిన ఈ ధర్నాకు తెలంగాణ రాష్ట్రం లోనీ అన్ని జిల్లాల నుంచి బీసీ నాయకులు తరలివచ్చి తమ పూర్తి మద్దతు తెలుపుతూ మహాధర్నాన్ని విజయవంతం చేయాలి అదేవిధంగా స్టూడెంట్స్ అందరూ పాల్గొనాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి స్టూడెంట్స్ బీసీ సంఘం మరియు బీసీ స్టూడెంట్స్ బిసి ఉద్యోగులు బీసీ ఫ్యాకల్టీ మద్దతుదారులు అభిమానులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదరులు అభిమానులు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని బేరి రామచందర్ పిలుపునిచ్చారు. సంఘం హెచ్ సి యు స్టూడెంట్స్ మరియు విద్యార్థిలే కాకుండా ఉద్యోగస్తులు కూడా పూర్తి మద్దతు తెలపడం విశేషం. ఒక్కొక్కరు బీసీ స్టూడెంట్ నాయకులు విద్యార్థులు ఉద్యోగస్తులు మరియు బీసీ ఫ్యాకల్టీ అందరు పాల్గొంటూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ ఉద్యోగులు బీసీ సంక్షేమ సంఘం సభ్యులు అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఆర్ టీ సి బస్సు లో ప్రయాణించిన డిప్యూటీ సీ ఎం మల్లు భట్టి విక్రమార్క



**ఖమ్మం, జూన్ 12,( వార్త ప్రభ ప్రతినిధి):**తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సామాన్యుల వలే ఆర్టీసీ బసులో ప్రయాణించారు. బుధవారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన భట్టిఈ సందర్భంగా ఖమ్మం నుండి బోనకల్ వరకు ఆర్టీసీ బస్సులో జర్నీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఉచిత బస్సు జర్నీ స్కీమ్ అమలుపై ప్రయాణికులతో ముచ్చటించారు. అనంతరం భట్టి మీడియాతో మాట్లాడుతూ.. ఉచిత ప్రయాణం స్కీమ్ పట్ల మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఎంతైనా ఖర్చు పెడతామని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లోనే ఉందని అన్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. మాట ఇచ్చినట్లుగానే కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఈ స్కీమ్‌ను అమలు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం విజయవంతంగా అమలు అవుతోంది.

# రవి కుమార్ యాదవ్ చే ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం శుభారంభం



**శేరిలింగంపల్లి,జూన్ 12 (వార్తాప్రభ)**:చందానగర్ డివిజన్ లోని తారనగర్ మార్కెట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం ప్రారంభోత్సవ వేడుకలో ఎం.రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రారంభించడం జరిగింది.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ షోరూం ను ఏర్పాటు చేసిన జగన్మోహనరెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎలక్ట్రిక్ వాహనాల వాడకం వలన వాతావరణ కాలుష్యం తగ్గుతుందని,పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగకరమని అన్నారు, వ్యాపారాభివృద్ధి చెంది అనేక శాఖలను ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి , నవతా రెడ్డి,వెంకట్, మల్లికార్జున్,స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్ల చే కాటమ నరసింహా యాదవ్ కు ఘన సత్కారం



**హైదరాబాద్,జూన్ 12 (వార్తాప్రభ)**: శ్రీకృష్ణ యాదవ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కాటమ నరసింహా యాదవ్ 75 వ జన్మదిన సందర్భంగా ఇటీవల శ్రీ ఎల్లమ్మ, పోచమ్మ దేవస్థానం మాజీ బోర్డు సభ్యులు ముచ్చర్ల ఆంజనేయులు ఆయనకు శాలవ తో సన్మానించి, మెమొంటో బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటమ నరసింహా యాదవ్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం మాజీ బోర్డు సభ్యులు పోచబోయినఅశోక్ యాదవ్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది మేకల ప్రేమ్ కుమార్ మరియుగరికపాటి శ్రీధర్ పాల్గొన్నారు.

# "బ్లాక్ అండ్ వైట్ రెస్టారెంట్" ప్రారంభోత్సవం



**కుత్బుల్లాపూర్ జూన్ 12 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ రంగారెడ్డి నగర్ ఐడిపిఎల్ డి మార్ట్ పక్కన కె. లక్ష్మణ్ రావు, మహేందర్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "బ్లాక్ అండ్ వైట్" రెస్టారెంట్ ను బుధవారం కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ నేటి రోజుల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలలో రెస్టారెంట్ వ్యాపారం ఒకటని, నిత్యం వినూత్న రుచులను వినియోగదారులకు అందించినప్పుడే వ్యాపారం వేగంగా అభివృద్ధి చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, బిఆర్ఎస్ నాయకులు జల్దా లక్ష్మీనాథ్, కార్తీక్ గౌడ్, బాలు నేత, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన మన్నె రాజు

**కుత్బుల్లాపూర్ జూన్ 12 (వార్తాప్రభ)** : మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్, 130–సుభాష్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు మన్నె రాజు పుట్టినరోజు సందర్భంగా బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మన్నె రాజును శాలువాతో సత్కరించి ప్రజల ఆశీస్సులతో రానున్న రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టాలని అన్నారు.



# ఎడిటోరియల్

## చిన్న నిర్ణయం.. అందరి మనసుల్ని దోచేసిన బాబు

మాటలు చెప్పే చంద్రబాబు చేతల విషయానికి వచ్చేసరికి తప్పులు చేస్తుంటారన్న మాట తరచూ వినిపిస్తూ ఉంటుంది. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. విపక్షంలో ఉన్న మరోలా వ్యవహరించటం ఆయనకు అలవాటుగా మండిపడుతుంటారు ఆయన ప్రత్యర్థులు. గతం సంగతి ఎలా ఉన్నా వర్తమానంలో మాత్రం ఏ విషయంలోనూ అజాగ్రత్తగా ఉండటం లేదు. ఆచితూచి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పేరు ప్రఖ్యాతుల కోసం తపన పడకుండా.. విపక్ష నేతగా ఉన్నప్పుడు తానేం మాట్లాడారో తాజాగా చేసి చూపించటంఆసక్తికరంగా మారింది.కక్షపూరిత రాజకీయాలు వద్దంటూనే.. తప్పులు చేసిన వారి విషయంలో ఉదాసీనంగా ఉండమని.. చట్టప్రకారం చర్యలు తప్పవని తేల్చేశారు. ఏదైనా రూల్ ప్రకారమే చేస్తామే తప్పించి.. అడ్డదిడ్డంగా చేయమన్న విషయాన్ని స్పష్టం చేశారు. తాను చెప్పే మాటల్ని చేతల్లో చేసి చూపిస్తున్నారు. అంతేకాదు.. చిన్న చిన్న విషయాల్లోనూ ఆయన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.జగన్ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే చిన్నారులకు జగనన్న విద్యా కానుక కింద యూనిఫారంలు.. షూస్.. పుస్తకాలు ఇతర వస్తువుల్ని ఉచితంగా అందించేవారు. అంతేకాదు.. స్కూళ్లలో చిక్కీలు మొదలుకొనిపలు తినుబండారాల్ని ఇచ్చేవారు. వీటిపైన జగన్ ఫోటో మస్ట్ గా ఉండేది. తాజాగా అధికారంలోకి రానున్న చంద్రబాబు.. గత ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాల్ని ఆపేయాలన్న ఆలోచనలో లేదన్న విషయాన్ని చంద్రబాబు స్పష్టం చేశారు.గత ప్రభుత్వం అమలు చేసిన పథకాల్ని అమలు చేయటం చేస్తున్నారు. యూనిఫారంలు.. పుస్తకాలు.. బ్యాగులను ఇప్పుడు కూడా పంపిణీ చేయాలని నిర్ణయించారు. అదే సమయంలో.. చిక్కీలు లాంటి తినుబండారాలపై జగన్ ఫోటో ఉండేది. దాని స్థానే ఏపీ రాజముద్ర ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. అదే సమయంలో తన ఫోటోకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వకుండా రాజముద్రను అచ్చేయటం ద్వారా చంద్రబాబు అందరి మనసుల్ని దోచేస్తున్నారు.ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల్లోగత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాల్ని.. అధికారంలోకి వచ్చినంతనే ఆపేయటం లాంటి పనుల్ని చేయమన్న బలమైన సంకేతాన్ని తాజా నిర్ణయంతో చంద్రబాబు తేల్చి చెప్పినట్లుగా చెప్పాలి. గత ప్రభుత్వం అమలు చేసే జగనన్న విద్యా కానుక పేరు మారుతుందే తప్పించి.. స్కూల్ పిల్లలకు ఇచ్చే కానుకను మాత్రం కంటిన్యూ చేస్తారు. అదే సమయంలో.. గత సర్కారు హయాంలో విద్యా కానుకలో భారీగా అక్రమాలు జరిగినట్లుగా ఆరోపణలు ఉన్న నేపథ్యంలో వాటిపై విచారణ చేయాలని మాత్రం నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఒక ఆసక్తికర చర్చ జరుగుతోంది. జగన్ అధికారంలోకి వచ్చినంతనే చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన ప్రతి కార్యక్రమాన్ని ఆపేశారు. అయితే.. జగన్ సర్కారు చేపట్టిన పథకాల్ని అమలు చేస్తున్న చంద్రబాబు కొత్త సంస్కృతికి తెర తీశారని చెబుతున్నారు.

## పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్న కూటమి నాయకులు

**రాయదుర్గం జూన్ 12,( వార్త ప్రభ ప్రతినిధి):**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో బుధవారం రాయదుర్గం పట్టణంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. బళ్లారి రోడ్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణసంచా పేల్చి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. జై చంద్రబాబు జై కాల్వ శ్రీనివాసులు అంటూ నినాదాలతో హోరెత్తించారు.

## అందాల "సెలయేరు"



అదిగదిగో సెలయేరు
దాని చెంత మా ఊరు
పారుతుందోయ్! గలగల
అందమెంతో జలకళ
పసి పిల్లల రీతిలో
పరుగు తీయు సెలయేరు
ఉపయోగం జగతిలో
అందరి క్షేమము కోరు
జలజల పారు సెలయేరు
చేయునోయ్! నయగారం
పచ్చదనం పెంచుతూ
ప్రకృతిని చేయు సింగారం
అవరోధాలెదురైనా
మున్ముందుకు సాగునోయి!
సెలయేరు అందాలతో
హాయినొందును కనుదోయి

**-గద్వాల సోమన్న**
9966414580

## ఆదురుపల్లిలో చీర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టిడిపి సంబరాలు

చేజర్ల జూన్ 12 (వార్తాప్రభ) ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు మంత్రిగా ఆనం రామనారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా మండలంలోని ఆదురుపల్లిలో సీనియర్ టిడిపి నాయకులు చీర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టిడిపి నేతలు సంబరాలు చేసుకున్నారు.బాణాసంచా పేల్చి,భారీ కేక్ కటింగ్ నిర్వహించి.స్థానికులకు స్వీట్లు పంచిపెట్టారు.చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి,ఆనం రామనారాయణ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా చీర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారి క్యాబినెట్లో స్థానం దక్కించుకున్న మంత్రులకు ముఖ్యంగా ఆనం రామనారాయణ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ అరాచక ప్రభుత్వాను అంతమొందించి,ప్రజలు రామరాజ్యాన్ని ఎన్నుకున్నారని,కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజల సుభిక్షంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## టిడిపి, బిజెపి, జనసేన సంబరాలతో దద్దరిల్లిన పామూరు పట్టణం



**కనిగిరి జూన్ 12 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు భారీ సంబరాలు నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం నేపథ్యంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బిజెపి కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య, జనసేన ప్రకాశం జిల్లా కార్యదర్శి వై రహిముల్లా, మండల అధ్యక్షులు దర్శి ఏడుకొండలు సారధ్యంలో కాపు వీధి నుండి మమ్మీ డాడీ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం మమ్మీ డాడీ సెంటర్లో పవన్ కళ్యాణ్ చిత్రంతో తయారుచేసిన 100 కేజీల కేక్ ను కూటమి నేతలు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో భారీగా కూటమి కార్యకర్తలు టిడిపి పామూరు పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు గౌస్ బాషా, మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య, షేక్ మస్తాన్ వలి (బడ బచ్చా) ఖాజా రహమతుల్లా, గుత్తి వెంకట రాజా, షేక్ సందాని, మొగుళ్లూరు మధు, షేక్ ఖాదర్ బాషా, జనసేన మహిళా మణులు, కనిగిరి, వెలిగండ్ల జనసేన మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# కొల్లు రవీంద్ర అనే నేను!!!

## చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో మంత్రి!!!



**మచిలీపట్నం జూన్ 12,( వార్త ప్రభ ప్రతినిధి ):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన మంత్రివర్గంలో కొల్లు రవీంద్ర లు బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ లో ని సచివాలయం వద్ద తెలుగుదేశం పార్టీ 45వ డివిజన్ ఇన్చార్జి, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సచివాలయ సిబ్బంది తదితరులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మీడియాతో మాట్లాడుతూ....చంద్రబాబు క్యాబినెట్లో మంత్రిగా కొల్లు రవీంద్ర కు అవకాశం కల్పించిన చంద్రబాబుకు మచిలీపట్నం నగరపాలక సంస్థ ప్రజలు ప్రజలందరి తరవున కృతజ్ఞతలు తెలియజేశారు.మచిలీపట్నం నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి లు ప్రజల ఆకాంక్షలకు అనువుగా పనిచేస్తారు అన్నారు.ముఖ్యంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ వివిధ డివిజన్ లో అనేక రకాలైన సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలను మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి లదృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తాము అన్నారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే విధంగా మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి ల సహాయ సహకారాలతో డివిజన్ లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతాము అన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తాము అన్నారు.డివిజన్ లో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రతినిత్యం అందుబాటులో ఉంటాము అన్నారు.ఈ కార్యక్రమంలో 45 డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గంజాల రవికుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి, కొనకళ్ళ భాను, డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, డాక్టర్ బొల్లా ప్రసాదరావు, లక్ష్మీనారాయణ, కాళీపట్నం రఘు, బత్తిన అగస్తేశ్వర రావు, షేక్ అబ్బాస్, జి కృష్ణమూర్తి, కోమటి వెంకటేశ్వరరావు తదితరులతోపాటు 45వ డివిజన్ సచివాలయ అడ్మిన్, అల్లాబక్షు, డివిజన్ సచివాలయ కార్యదర్శి, కే రామాంజనేయులు, వీఆర్వో, పెదబాబు తదితర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది ప్రజలే స్వచ్ఛందంగా పట్టం కట్టిన ప్రజా ప్రభుత్వం

■ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ ఫతాఉల్లాహ్



**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నారా చంద్రబాబునాయుడు నాలుగవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగానే సీనియర్ ముహమ్మద్ ఫతాఉల్లాహ్ ఆధ్వర్యం లో బుధవారం ఒక్కసారిగా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.54 55 డివిజన్ల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గణపతి రావు రోడ్డు లోని ముహమ్మద్ ఫతాఉల్లాహ్ కార్యాలయం ఖిద్మత్ ఘర్ వద్ద పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి ప్రజలకు స్వీట్లు పంచీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా మాట్లాడుతూ ఈరోజు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు చాలా శుభదినం అని ఈరోజు నుంచి అరాచక పాలన అంతమైందని తెలియజేశారు.ఇది ప్రజలే స్వచ్ఛందంగా పట్టం కట్టిన ప్రజా ప్రభుత్వమన్నారు.జగన్మోహన్ రెడ్డి అతని అనుచరులు చేసిన అరాచకాలు అంతా ఇంతా కాదని ముఖ్యంగా ముస్లింలకు అయితే చాలా చాలా బాధలు పెట్టారని ఎక్కడ కూడా ముస్లింల అభివృద్ధికి తోడ్పడలేదని తెలిపారు.ఇక చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉంటారని రాష్ట్ర అభివృద్ధి జరిగిద్దని అలాగే రాష్ట్ర రాజధాని అమరావతి పురోగతివైపు పయనిస్తదని అన్నారు.అలాగే ప్రతి తెలుగుదేశం నాయకుడు కార్యకర్తకు మరింత బాధ్యత పెరిగిందని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాద్ చిన్ని సహకారంతో అలాగే పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి సహకారంతో ప్రజల సమస్యలు తీర్చే పెద్ద బాధ్యత మా అందరిపై ఉందని ఎన్నికల్లో ఎలా కలిసి పని చేసామో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశలో కూడా అందరూ కలిసి పని చేద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాలనలో మహిళలు అనేక ఇబ్బందులకు గురయ్యారని ఇక తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళల పురోగతి ఉంటుందని ఎక్కడా కూడా ఎటువంటి ఇబ్బందికర పరిస్థితిలో ఉన్న మీ ముందు ఉంటామని అలాగే రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత రాష్ట్ర మంత్రిగా అయినందుకు రాష్ట్ర మహిళలందరూ సంతోషిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తమిమ్ అన్సార్, జాహిద్, ఖయ్యాం, అబ్దుల్ హాది,షేక్ గౌస్,షేక్ సిలార్,దూండి రాజకుమార్, షేక్ ఫెరోజ్,దాఉద్, రాజు, షేక్ రేష్మా, షేక్ ముంతాజ్,కె మాల్లేశ్వరి, వై పద్మ, నశీమ , రేష్మా,తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి సత్యనారాయణ స్వామి నిశ్చితార్థం

**అనంతపురం జూన్ 12,( వార్త ప్రభ ప్రతినిధి):** అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలో నేసే పేటలో వెలసిన శ్రీ వరలక్ష్మి సత్యనారాయణ స్వామి ఆలయంలో బుధవారం ఉత్సవమూర్తులకు నిశ్చితార్థ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణులతో వేద పారాయణం, ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పురవీధుల్లో స్వామి వారి ఉత్తమ మూర్తిని పల్లకిపై ఘనంగా ఊరేగించారు. చిన్నారుల కోలాట ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. రేపు కల్యాణోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు.



## తెదేపా సీనియర్ నాయకులు గంగవరపు మురళి ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు పట్టాభిషేకం వేడుకలు

**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**9ఎన్డీయే కూటమి తరపున తెదేపా నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం వేడుకలు బుధవారం ఉదయం తెదేపా సీనియర్ నాయకులు గంగవరపు మురళీ ఆధ్వర్యంలో సితార సెంటర్లో ఘనంగా నిర్వహించారు. గంగవరపు మురళీమోహన్ కార్యాలయం వద్ద ఎల్ ఈ డి స్క్రీన్ ఏర్పాటు చేశారు. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి గా నాలుగో సారి పట్టాభిషేకం దృశ్యాలు గంగవరపు మురళి ఏర్పాటు చేసిన ఎల్ ఈ డి స్క్రీన్ పై వందలాది మంది తిలకించారు. ప్రమాణ స్వీకారం మహోత్సవం పూర్తి కాగానే ఇక్కడ బాణసంచా కాల్చారు. మిఠాయిలు పంపిణీ చేశారు. పెట్టలేని ఆనందంగా ఈలలు వేశారు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పట్టారాని ఆనందంతో శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరపు మురళి తో పాటుగా నర్రావంశీ, సాయిసుధాకర్ , సోమశేఖర్ , నాగుల్ మీరా , మల్లె బోయినకొండ, వీరారెడ్డి , గాలిషా ,మాల కొండయ్య, రెడ్డిమోహన్ , జగన్ , హేమసుందర్ , కుమార్ , లోకేష్,అఖిల్,తదితరులు పండుగ చేసుకొన్నారు.

## 46 వ,డివిజనులో ఘనంగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం వేడుకలు





**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నవ్యంధ్రప్రదేశ్ కి 4వ సారి ముఖ్యమంత్రి గా తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వికరం చేసిన సందర్భంగా 46వ డివిజన్ లొ తెలుగుదేశం పార్టీ సీనియర్ రాష్ట్ర బి సి నాయకులు గుర్రం కొండా ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. 46వ డివిజన్లో ఫైర్ స్టేషన్ దగ్గర వున్న టీడీపీ జెండా ఎగర వేసి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమం లొ 46వ డివిజన్ అధ్యక్షులు ధీటి ప్రభు దాస్,సెక్రటరీ ధనాల శ్రీనివాస్ , సిటీ బి సి నాయకులు యనిగళ్ల అమర్ బాబు ,క్లస్టర్ ఇంచార్జ్ లోకేష్ ,పీతల హరిబాబు,ఎస్ సి నాయకులు పాలవాయ్ దాసు,గుర్రం ప్రసాద్ ,శ్రీను నాయక్,చుక్క నరేష్, భూన,జి.రాజు,మధు, బాజీ,సాధిక్,అర్షద్,సుభాని,కిషోర్ నాయక ఉదయ్,మురళి నాయక, గంగాధర్ జూనీ బాషా తదితరులు పాలుగోన్నారు.

## ఇంద్రకీలాద్రిపై షష్టి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు





**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి )**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై బుధవారం షష్టి సందర్భంగా(ప్రతి నెలా షష్టి రోజున జరుపు) దేవస్థానం మహమండపం 7వ అంతస్తు లో ఆలయ అర్చకులుతో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల కళ్యాణం మంగళవాయిద్యములు, వేదపండితుల మంత్రోచ్చారణలు నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామరావు పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో అర్చక సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. షష్టి సందర్భంగా భక్తులు సుబ్రమణ్య స్వామి వారి కల్యాణంను నందు విశేషముగా పాల్గొన్నారు.శ్రీ అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన భక్తులు కళ్యాణం ను భక్తి శ్రద్దలతో తిలకించారు..

## విజయ విలాస్ పాన్ షాప్ నబి ఇక లేరు



**విన్నన్నపేట జూన్ 12,( వార్త ప్రభ ప్రతినిధి ):**వివాహాది శుభకార్యాలకు పాన్ తయారీలో పేరెన్నిక కలిగిన విజయ విలాస్ పాన్ సెంటర్ నబి వైసిపి ఓడిపోవడంతో మానసిక ఒత్తిడికి గురై గుండెపోటుతో ఆసుపత్రిలో వైద్యం పొందుతూ మరణించినట్లు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెక్కలపు వెంకట కుటుంబరావు మీడియా కు తెలియజేశారు.

# బిజెపి పార్టీలో చేరిన కొమ్మల పెంచలయ్య ప్రసాద్





**చేజర్ల జూన్ 12 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన చేజర్ల బస్టాండ్ ఆవరణలో భారతీయ జనతా పార్టీ నాలుగవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడుకి చేజర్ల బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు కంచి బాణా సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అలాగే ఈ కార్యక్రమంలో చేజర్ల మండల అధ్యక్షులు గుండాల విజయభాస్కర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కుంకు బాలయ్య నాయుడు బట్టల కృష్ణయ్య ఆధ్వర్యంలో గొల్లపల్లి గ్రామానికి చెందిన కొమ్మల పెంచలయ్య కొమ్మల ప్రసాద్ భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగినది. బిజెపి అధ్యక్షులు గుండాల విజయ భాస్కర్ రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించి బిజెపి కండువా కప్పి ఆహ్వానించడం జరిగినది. కొమ్మల పెంచలయ్య కొమ్మల ప్రసాద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు నచ్చి భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ నాయకత్వం వారి విధి విధానాల నచ్చి పార్టీలో చేరడం జరిగిందని ప్రజలకు ప్రధానమంత్రిగా వారు చేసిన సేవలు నచ్చి పార్టీలో చేరామని తెలిపారు. మండల బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈ నెల 14 శుక్రవారం జిల్లా ఉపాధి కార్యాలయంలో మేగా జాబ్ మేళా...!

**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా ఉపాధి కార్యాలయంలో మరియు స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణ జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు జూన్ 14వ తేది అనగా శుక్రవారం నాడు విజయవాడలోని జిల్లా ఉపాధి కల్పన అధికారి వారి కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ ఐ.టి.ఐ కాలేజీ నందు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారని జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి.విక్టర్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేగా జాబ్ మేళాలో లైఫ్ స్టైల్, జ్యోతి ఫెసిలిటీ మేనేజ్మెంట్, యాక్సిస్ బ్యాంక్, వరుణ్ మోటార్స్, విజేత స్టోర్స్, స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ సాయి ఎంటర్ప్రైజెస్, మాత్రే హెచ్.ఆర్ ప్రైవేట్ లిమిటెడ్, జయలక్ష్మి సి ఫుడ్స్, జే న్యూస్ సెక్యూరిటీస్ వంటి కంపెనీల్లో ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు. కావున జిల్లాలోని పదవ తరగతి ఐటిఐ డిప్లమా మరియు ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు నిరుద్యోగుల పూర్తి బయోడేటా ధృవ పత్రాలు జిరాక్స్ కాపీలు ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు జీత భత్యం 12 వేల నుండి 25 వేల వరకు వేతనం లభిస్తుందని తెలియపరిచారు. ఆసక్తి గల అభ్యర్థులు www.ncs.gov.in వెబ్ సైట్ లో వివరములు నమోదు చేసుకోగలరు. ఇతర వివరములకు 8142416211 నెంబర్కు సంప్రదించవచ్చని తెలిపారు.

# భవానీ పురం ఎన్డీఏ కూటమి కార్యాలయంలో ఘనంగా నారా వారి పట్టాభిషేకం వేడుకలు



**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నారా చంద్రబాబునాయుడు (పట్టాభిషేకం) ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానిపురం లో బీజేపీ (ఎన్డీయే కూటమి) కార్యాలయంలో బుధవారం సంబరాలు చేసుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, టీఎన్ఎస్ఎఫ్ భాను, అఖిల్ చౌదరీ, పచ్చ మల్లికార్జున, చరణ్, ఉమ , నాయుడు, తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశమే హద్దుగా ఎన్డీయే కూటమి నాయకులు సంబరాలు

## చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా కలువాయిలో భారీ కేక్కు కట్ చేసిన కూటమి నాయకులు



**కలువాయి, జూన్ 12 (వార్తప్రభ):** నెల్లూరు జిల్లా కలువాయి మండల కేంద్రంలో సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన కూటమి ఈరోజు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో కలువాయిలో ఎన్డీయే కూటమి నాయకులైన చల్లా రఘురామిరెడ్డి, గోనుగుంట వెంకటేశ్వర నాయుడు, దండు పెంచలయ్య(డి.పి), బుజ్జి రెడ్డి, గడ్డం కిషోర్ రెడ్డి మరియు కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి మిఠాయిలు పంచుకొని భారీగా బాణసంచాను కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయాన్ని కూటమికి అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాల కట్టుబడి రాష్ట్ర అభివృద్ధిని చేసి చూపిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి, టిడిపి కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు

## సంబరాలు జరుపుకున్న చేజర్ల బిజెపి నాయకులు కార్యకర్తలు






**చేజర్ల జూన్ 12 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన బస్టాండ్ సెంటర్ లో బుధవారం భారతీయ జనతా పార్టీ మండల కమిటీ అధ్యక్షులు గుండాల విజయ బాస్కర్ రెడ్డి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణం స్వీకారం చేస్తున్న సంధర్భంగా మరియు దర్మవరం శాసన సభ్యులుగా బిజెపి తరపున గెలిచిన సత్యకుమార్ యాదవ్ చంద్రబాబు కూటమి కేబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నందుకు బారీ కేక్ ను కట్ చేసి బిజెపి కార్యకర్తల నడుమ అంగరంగ వైభవంగా సంబరాలు జరపడం జరిగినది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ప్రధానమంత్రిగా మూడవసారి నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టడం అలాగే రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడం చాలా సంతోషకరమని తెలిపారు. ప్రజలకు మంచి చేసే విధంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు గెలవడం సంతోషమని ఈ రాష్ట్రానికి భారతీయ జనతా పార్టీ ప్రజలకు మరింత దగ్గర అయిందని పేర్కొన్నారు. మోడీ అంటే గ్యారెంటీ అని బిజెపి అంటే ఒక నమ్మకమని ప్రజలకు బాగా అర్థమవుతుందని తెలిపారు. ప్రజలు భారతీయ జనతా పార్టీ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తెల్లబాటి వెంకట రామానాయుడు వరికుటి ప్రేమ్ చంద్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి చేజర్ల మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు లాలి వెంకటయ్య కామంచి భద్రయ్య దళిత మోర్చా మండల అధ్యక్షులు ఎల్లంటి శ్రీనివాసులు అలాగే బిజెపి నాయకులు కోటిరెడ్డి కొమ్మల పెంచలయ్య కొమ్మల ప్రసాద్ మరియు కార్యకర్తలు తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

- జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం.
- జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు పిలుపు



**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి )** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు పిలుపునిచ్చారు. ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కలెక్టర్



ఎస్ ఢిల్లీరావు ఆయన చాంబర్లో కార్మిక, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, సంయుక్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది జూన్ 12వ తేదీన ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం నిర్వహించడం జరుగుతుందన్నారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరిలో అవగాహన చైతన్యం కల్పించేందుకు ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) సంయుక్త ఆధ్వర్యంలో 2002 నుండి ప్రతి ఏడాది ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వ యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషిని అభినందించారు. అన్ని శాఖల సమన్వయంతో బడి ఈడు బాలలను బడిలో చేర్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. అనంతరం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణకు కలిసి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కోఆర్డినేటర్ అరవ రమేష్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెలగా జోషి, కార్మిక శాఖ అధికారులు శ్రీనివాసరావు, మహేశ్వరరెడ్డి, రత్నకుమారి, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు ఎం. రాజేశ్వరరావు, కిరణ్ కుమార్, శారద, రాణి, బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రటరీ కోటి ప్రకాష్ కుమార్, బచ్పన్ బచావో ఆందోళన్ (బీబీఏ ) కోఆర్డినేటర్ కె. శ్రీకాంత్, వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు హృదయ రాజు, మోహనకృష్ణ, సునీల్, సంయుక్త ఫౌండేషన్ ప్రతినిధులు ఉన్నారు.

# "ఉద్యోగార్దులందరిలో సాధించాలనే లక్ష్యమే ఏకైక ధ్యేయంగా ఉండాలి "

- ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ డాక్టర్ వడ్లమాని రవి



**విజయవాడ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉద్యోగాల పోటీ పరీక్షలకు శిక్షణ పొందే అభ్యర్థులందరూ అనుకున్నది సాధించాలనే ఏకైక లక్ష్యమే ధ్యేయంగా ఉండాలని ప్రముఖ రొటేరియన్, చార్టెడ్ అకౌంటెంట్ డాక్టర్ వడ్లమాని రవి అన్నారు. బుధవారం ఉదయం పెదకాకాని మండలం , వేనీగండ్ల గ్రామ శివారులోని కౌండిన్య పురంలో.... కౌండిన్య ఐఏఎస్ అకాడమీ నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగాల శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ సభలో డాక్టర్ వడ్లమని రవి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఈవీ నారాయణ అధ్యక్షత వహించారు. డాక్టర్ వడ్లమాని రవి



ప్రసంగాన్ని కొనసాగిస్తూ మనం ఎక్కడ పుట్టాం ,ఎవరికి పుట్టాం అన్నది కాకుండా ముఖ్యంగా ఎలా పెరిగాం ,ఎలా ఎదిగా%శీ% ,ఏ స్థాయికి చేరామన్నదే ముఖ్యమన్నారు. అందుకే అందరూ ...ఎంతో కష్టమైన, మనం అనుకున్న దానికంటే ఎక్కువ స్థాయిలో లక్ష్యాన్ని పెట్టుకుంటే ... అనుకున్న స్థాయికి ప్రతి ఒక్కరం చేరవచ్చునన్నారు. మదర్ తెరిసా వంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని తాము అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు .మన లక్ష్యం, మంచిది ,సరైనది న్యాయబద్ధమైనది, అయితే ప్రకృతి కూడా సహకరించి మనల్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందన్నారు .ముందు మన మీద మనకు నమ్మకం ఉంటే... మనదే విజయం అవుతుందన్నారు .ఏ పని చేసిన, ఏ పరీక్షకు ప్రిపేర్ అయిన చిత్తశుద్ధితో సాధించారనే లక్ష్యంతో చేసినప్పుడు తప్పక విజయం శిఖరాలను చేరతామన్నారు. సభలో పాల్గొన్న కౌండిన్యఐఏఎస్ అకాడమీ అకాడమిక్ డీన్ ,కమర్షియల్ టాక్సెస్ విశ్రాంత జాయింట్ కమిషనర్ వై .సత్యనారాయణ మాట్లాడుతూ మనిషికి ఏ రంగంలోనైనా విజయమే ముఖ్యమని ...ఆ విజయం ఆనందాన్ని ఇస్తుందని ...అప్పుడే జీవితం లో సుఖశాంతులు ఉంటాయన్నారు. ఉద్యోగాల పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు ముందు జ్ఞానం పొందే పరిస్థితులను ఏర్పరచుకొని ఆ జ్ఞానాన్ని నైపుణ్యతగా మార్చుకొని, సానుకూల దృక్పథంతో ప్రణాళిక బద్ధంగా శ్రమించిన వారే విజయ శిఖరాలను చేరతారన్నారు .బ్యాంకు ఉద్యోగాలలో ఎన్నో స్థాయిల ఉద్యోగాలు ఉన్నాయని ,ఏ స్థాయి ఉద్యోగమైనా సాధించే నైపుణ్యతను సంపాదించుకోవాలన్నారు. ఎంతో అనుభవం గల నిపుణులైన ,అధ్యాపకులు ఎంతో శ్రమకోర్చి ఇక్కడకు వస్తున్నారని ,వారి ఏర్పాట్ల కోసం కౌండిన్యఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపక వ్యవస్థాపకులు ఎంతో ధనాన్ని, సమయాన్ని వెచ్చిస్తున్నారని... అభ్యర్థులు క్రమశిక్షణతో తరగతు లకు హాజరై ఉద్యోగార్థులుగా మారడమే మా లక్ష్యమన్నారు .సభలో పాల్గొన్న టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నటువంటి సదుపాయాలు అప్పుడు మాకు ఏమీ లేవని, అయినా కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించామన్నారు. అయితే ఇప్పటి వారికి కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ,కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వంటి సంస్థలు ఆర్థికపరంగా ,శిక్షణా పరంగా ఎంతో సహాయ సహకారాలు అందించటం అభినందనీయమన్నారు. అభ్యర్థులు కష్టపడితే అందరూ ఉద్యోగాలు సాధించవచ్చునన్నారు. సభాధ్యక్షులు ఇవి డాక్టర్ నారాయణ మాట్లాడుతూ ఒక కుటుంబం ,సమాజం అభివృద్ధి ఒక విద్యా ,ఉద్యోగాల పైనే ఆధారపడి ఉంటుందనే ప్రధాన ఉద్దేశంతోనే కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్, కౌండిన్య ఐఏఎస్ అకాడమీ లను స్థాపించామన్నారు .వసతులకు ఏమాత్రం లోటు లేకుండా బోధనాపరమైన నైపుణ్యత కలిగిన అధ్యాపకులతో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా మహిళ అభ్యర్థులను ప్రోత్సహించాలని వారికి... కొందరి స్పాన్సర్స్ సహకారంతో ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు .రెండు తెలుగు రాష్ట్రాల్లోని అభ్యర్థులు ఎవరైనా కౌండిన్యఐఏఎస్ అకాడమీ సేవల్ని, సదుపాయాలను వినియోగించుకోవచ్చు అన్నారు .కేవలం అధ్యాపకుల ఖర్చులు, నిర్వహణ చార్జీలను మాత్రమే ఫీజుగా స్వీకరించడం జరుగుతుందన్నారు .సభలో న్యాయమూర్తి దాసరి బాలకృష్ణ, అధ్యాపకులు కోటేశ్వరరావు ,అమర్నాథ్, అరుణ కిరణ్ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు. తొలుత కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వాకా రాంగోపాల్ గౌడ్ అతిథులను వేదిక మీద ఆహ్వానించారు.

# కేంద్రమంత్రులు, మహారాష్ట్ర సీఎంలకు స్వాగతం పలికిన ఎంపి శివనాథ్ (చిన్ని)

## నితిన్ గడ్కరీ, చిరాగ్ పాశ్వాన్, సీఎం ఏకనాథ్ షిండే రాక గన్నవరం విమానాశ్రయంలో కేశినేని శివనాథ్ సందడి





**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన కేంద్రమంత్రులు, మహారాష్ట్ర సీఎం, ఎంపీలకు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం పలకారు. బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి గన్నవరం ఎయిర్ పోర్ట్ లోనే వేచి వుండి ముంబై, ఢిల్లీల నుంచి ప్రత్యేక విమానాల్లో వచ్చిన కేంద్రమంత్రి చిరాగ్ కుమార్ పాశ్వాన్, రాజ్యసభ ఎంపి ప్రఫుల్ పటేల్, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర సీఎం ఏక్ నాథ్ షిండేలకు పూలబోకే అందించి స్వాగతం పలికారు. అనంతరం వారిని ఎయిర్ పోర్ట్ వెలుపల వెహికల్స్ ఎక్కించి సభాస్థలికి పంపించారు. ముందుగా కేంద్రమంత్రి చిరాగ్ కుమార్ పాశ్వాన్ రాగా, ఆ తర్వాత రాజ్యసభ ఎంపి ప్రఫుల్ పటేల్, కాసేపటి అనంతరం నితిన్ గడ్కరీ, ఏక్ నాథ్ షిండే లు రావటం జరిగింది. వీరందరికి కేశినేని శివనాథ్ తో పాటు అమలాపురం ఎంపి గంటి హరీష్ మాథూర్ కూడా స్వాగతం చెప్పారు. అతిధులకు స్వాగతం పలికే సమయంలో కేశినేని శివనాథ్ చాలా ఉత్సాహంగా ఎయిర్ పోర్ట్ లో అటు ఇటు తిరుగుతూ సందడిగా కనిపించారు.

# నూతన ప్రభుత్వం జర్నలిస్టుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి



**విజయవాడ, జూన్ 12,( వార్త ప్రభ ప్రతినిధి):** గడచిన ఐదేళ్లుగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం పట్ల నూతన ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలంటూ సీనియర్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యూజె ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శి నిమ్మరాజు చలపతిరావు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా అక్రిడిటేషన్లు, ఇళ్ళ స్థలాలు, పిల్లలకు ఫీజు రాయితీ పట్ల దృష్టి సారించాలంటూ నిమ్మరాజు కోరారు. ఈ సందర్భంగా నూతన మంత్రులు పలువురిని అభినందిస్తూ లేఖలు రాసారు.

# ప్రమాణ స్వీకారం శుభాకాంక్షలు



## అసామాన్య అనుభూతికి ఉద్వేగపూరిత మధురానుభూతి ఈ చిత్రం.

కష్టకాలంలో అండగా నిలిచిన మిత్రులే మానవతకు ప్రతిరూపాలు. విధిని ఎదిరించలేని నిస్సహాయ స్థితిలో నలిగిపోతున్న చంద్రబాబు జైలు జీవితం ఓ చీకటి అధ్యాయం. దేశాన్ని ఏలిన నాయకుడు దీనంగా మిగిలిపోయాడు. 53 రోజుల పాటు ఊచల వెనుక బంధించి బెయిల్ కూడా దక్కకూడదని శత్రు పక్షం కక్ష కట్టిన వేళ స్వపక్షం చింతిస్తూ రోదిస్తున్న సమయంలో అడుగు పెట్టిన అనూహ్య స్నేహితుడు పవన్ కళ్యాణ్. తనువంతా అవమానాలతో, దారంతా ముళ్ళ బాటన నడుస్తూ, నిరంతరం ధైర్యాన్నే ఛోంచేస్తూ, అదే శత్రు పక్షం పై పోరాటం చేస్తున్న రుద్ర ప్రతాపుడిగా తిరుగుతున్న పవన్ కళ్యాణ్ కేవలం దేశభక్తి మాత్రమే ఆయుధంగా చేసుకొని బుస కొడుతున్నాడు. ఉమ్మడి శత్రువు చేసిన చంద్రబాబు అరెస్టు అనే అఘాయిత్యాన్ని ఖండిస్తూ జైల్లో పడిన కామ్రేడ్ ను కలిసి పలకరించాడు. గాయపడిన హృదయంతో తల్లడిల్లుతున్న ఆ 73 ఏళ్ల వృద్ధ నాయకుడి కనుల చెమరింపుకు కదిలిపోయాడు. తక్షణమే తన పక్షాన్ని వృద్ద నాయకుడి పక్షానికి బాసటగా నిలుపుతూ నిర్ద్వంద నిర్ణయం ప్రకటించి శత్రు పక్షానికి చెమటలు పుట్టించాడు. తన స్వబలం కన్నా తన స్వభావాన్ని బాణంలా సంధించి ఉమ్మడి శత్రువును మట్టుబెట్టేందుకు షరతులు లేని సంధితో గంధకం అంటించాడు. వృద్ధ నాయకుడి కుటుంబానికి తన యువరక్తం ధారపోస్తానని భరోసా ఇచ్చాడు. దైవం తథాస్తు అన్నది. అక్కడి నుంచి ఉమ్మడి శత్రువు ఓటమి కోసం ఎదురైన ప్రతి సందర్భంలోనూ తన స్వబలాన్ని, స్వార్థాన్ని వదులుకుని, తన స్వభావాన్ని ఉదారంగా చేసుకుని నారి సంధించి ఈనాడు నారా చంద్రబాబు నాయుడు జనసేన కుదిర్చిన భాజపా బాసటతో మళ్ళీ దేశనాయకుడిగా వృద్ధ నాయకుడి హోదాను డిసైడ్ చేశాడు. శత్రు పక్షాన్ని అదః పాతాళానికి తొక్కి చూపించక పోతే తన పేరు పవన్ కళ్యాణే కాదని చేసిన శపథం నెరవేర్చుకున్నాడు. ఉమ్మడి శత్రువును జయించిన పోరాటంలో మొదటి పోటు పొడిచిన ప్రతాపరుద్రుడు పవన్ కళ్యాణే. చంద్రబాబు కున్న అక్షౌహిణుల సైన్యం పవన్ కు అంతులేని జన బలంగా మారి కలిసొచ్చి నిలబడింది. అతడొక యోధుడు, తుఫాన్ అంటూ దేశ ప్రధాని ఇచ్చిన కితాబు తాజాగా ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి తెచ్చిన కూటమిలో ఛాంపియన్ షిప్ ట్రోఫీ పవన్ కే దక్కింది. కానీ తన ఆవేశం, తన ఉద్వేగం, తన తుఫాన్ తత్త్వం, తన యోగ్యత అంతా రాష్ట్ర ప్రజల బాగు కోసం తప్ప వేరే ఆలోచన లేదని స్వచ్ఛందంగా ప్రకటించారు పవన్. రాష్ట్రానికి మంచి భవిష్యత్తును, మంచి అభివృద్ధిని అందించే నాయకత్వం... అనుభవం ఉన్న వృద్ధ నాయకుడు చంద్రబాబుకే కట్టబెడుతూ స్వయంగా తీర్మానించారు. జైలులో నలిగిపోయిన ఆయనను, ఆయన పడిన వేదన చూసి కదిలిపోయానని, ఇక ప్రశాంతంగా పరిపాలించమని కోరుతూ ఉమ్మడి శత్రువు పై దక్కిన విజయాన్ని గర్వంగా కాకుండా బాధ్యతగా భావించి సుపరిపాలన అందించమని చేతులు పట్టుకుని శుభాకాంక్షలు ?? తెలిపారు. ఆ క్షణంలో తీసిన ఈ ఫొటోలో జరిగిన కథ అంతా గుర్తు చేసుకుంటూ.. కళ్ళు మూసుకుని పరిపూర్ణ కృతజ్ఞత అర్పిస్తున్న చంద్రబాబు ఫీలింగ్ స్పష్టంగా కనిపించే ఈ ఫొటో ఆధునిక భారతీయ రాజకీయ చరిత్రలో మిలియన్ డాలర్ల కు కూడా దొరకని అంతకంటే ఎక్కువ విలువైన అరుదైన చిత్రం. ఆపదలో అడగకుండా వచ్చి, చేయూత నిచ్చిన వారిని ఏమంటాం... ఆపై ఊహించని విజయాన్ని కూడా ఇచ్చి ఇది నీదే అని నవ్వుతూ చేతిలో చేయి వేసి నిన్ను విజేతగా చేసి ప్రపంచానికి అందిస్తే ఆ మనిషికి పేరేమి పెడతాం... చంద్రబాబు అంతే కృతజ్ఞతతో ఆ చేతిని కళ్ళుమూసుకుని మౌనంగా స్పృశిస్తే అది కదా ఇరువురి ధన్యతా... చంద్రబాబుకు స్వబలం లేదని కాదు.. పవన్ స్వభావ బలం వెలకట్టలేని బలగం గా పనిచేసింది. ఘనఫలితాన్ని అందించింది. ఇద్దరూ విజేతలే. జగన్ కు పవన్ లాంటి మిత్రులు దొరకలేదు. దురదృష్టం.

**డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్థి)**

# ఢిల్లీలో 15 మ్యూజియంలకు బాంబు బెదిరింపులు




**న్యూఢిల్లీ** దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. దేశంలో పలు విమానాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాలు, రాజకీయ నేతలకు వరుస బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ఢిల్లీలోని సుమారు 15 మ్యూజియంలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఇటీవల కొన్ని రోజుల క్రితం ఒక 13 ఏళ్ల కుర్రాడు టోరంటో విమానంలో బాంబు పెట్టినట్లు ఢిల్లీ విమానాశ్రయానికి కాల్ చేశాడు. మే నెలలో ఢిల్లీలోని నాలుగు ఆసుపత్రులకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి.రాజధాని ప్రాంతంలోని రైల్వే మ్యూజియం సహా మొత్తం 10 నుంచి 15 మ్యూజియంలకు కొందరు వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిల్స్ పంపారు. దీంతో వెంటనే అప్రమత్తమైన ఢిల్లీ పోలీసులు రంగంలోకి దిగి ఆయా మ్యూజియంల వద్ద తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువూ, పేలుడు పదార్థాలు కనిపించలేదు. దీంతో ఇది బూటకపు మెయిల్ అని తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు.రెండు రోజుల క్రితం జమ్ములోని శివ్ ఖోరి నుండి కాట్రాకు వెళ్తున్న యాత్రికుల బస్సు మీద ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో బస్సు అదుపు తప్పి లోయలో పడి మొత్తం 9 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 33 మంది గాయపడ్డారు. ఈ ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు రంగంలోకి దిగిన భద్రతదళాల కాల్పులలో ఒక తీవ్రవాది మరణించగా, ఒక పౌరుడు గాయపడ్డాడు. చుట్టుపక్కల గ్రామాలలో తిరుగుతూ స్థానికులను ఉగ్రవాదులు తాగునీళ్లు అడుగుతుండగా వారు భయంతో తలుపులు మూసుకుని ఆర్మీకి సమాచారం అందిస్తున్నారు.

# కార్మిక నేత జంగా మాలకొండా రెడ్డి సేవలు స్ఫూర్తి దాయకం

## సంతాప సభలో నివాళులు అర్పించిన పలువురు భవన నిర్మాణ కార్మికులు



**విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని భవన నిర్మాణ రంగానికి చెందిన కార్మిక నేత జంగా మాల కొండా రెడ్డి సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు అన్నారు. అనారోగ్యంగా ఇటీవల మృతిచెందిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పశ్చిమ సిటీ గౌరవాధ్యక్షులు జంగా మాల కొండారెడ్డి (జె.ఎం. రెడ్డి) సంస్మరణ సభ భవానీపురంలోని ఆయన నివాసం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి. హెచ్ శ్రీనివాస్, సిఐటియు నాయకులు, 60వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, ఎ. వెంకటేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పశ్చిమ సిటీ అధ్యక్ష కార్యదర్శులు రాంబాబు, శంకర్లు పాల్గొని తొలుతగా జె.ఎం కొండా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పిల్లి నరసింహారావు మాట్లాడుతూ



బిల్డింగ్ రంగంలో తాను పనిచేసుకుంటూనే, సిఐటియు యూనియన్లో కార్మికుల పక్షాన అనేక సేవలు అందించేవారని కొనియాడారు. భవన నిర్మాణ కార్మికులకు ఎల్లవేళలా అండగా నిలిచేవారని తెలిపారు, ఆయన మరణం బిల్డింగ్ రంగానికి చెందిన కార్మికులకు తీరని లోటన్నారు. ఎన్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇసుక లేకపోవటంతో 2019లో అనేకమంది భవన నిర్మాణ కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జెఎం కొండా రెడ్డి నిత్యం కార్మికుల సమస్యలను తెలుసుకుంటూ వారి ఇబ్బందుల పరిష్కారానికి ముందుండే వారని కొనియాడారు. అలాంటి కార్మిక నాయకుని మృతి తీరనిదన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రభుత్వాలు కూడా కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిఐటియు నాయకులు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ జె. ఎం కొండా రెడ్డి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, కార్మికులకు అండ దండలు అందిచేవారని తెలిపారు. అలాగే పశ్చిమ నియోజకవర్గంలో సిపిఎం పార్టీ మోటూరు హనుమంతరావు కార్యాలయం నిర్మాణంలో అనేక విధాలుగా సేవలు అందించటంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. జె. ఎం కొండా రెడ్డి చూపిన మార్గంలో ప్రతి ఒక్క కార్మికుడు నడుచుకోవాలని అప్పుడే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్. సుబ్బారెడ్డి, ఇ.వి. నారాయణ, కె. సూరిబాబు, వెంకట్రావు (చౌదరి), అంబులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు, కొండా రెడ్డి అభిమానులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక సంఘంతో కర్ణాటక ఆర్థిక సంఘం భేటి

◆ స్థానిక సంస్థల పని తీరుపై భేటి ◆ ఆర్థిక పరిస్థితులపై సుదీర్ఘ సమీక్ష
◆ స్థానిక సంస్థల బలోపేతానికి నిర్ణయం ◆ సమీక్ష లో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక సంఘం ◆ -పాల్గొన్న చైర్మన్ రాజయ్య,ఆర్థిక సంఘం కార్యదర్శి స్మితా సబర్వాల్
◆ పాల్గొన్న కర్ణాటక ఆర్థిక సంఘము చైర్మన్ నారాయణ స్వామి,సభ్యులు యం.డి సమెల్ల,ఆర్ యస్ పాండే లు



**హైదరాబాద్, జూన్ 12,( వార్త ప్రభ ప్రతినిధి):**స్థానిక సంస్థల బలోపేతానికి పరస్పరం అవగాహన పెంపొందించుకునేందు తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాలు దృష్టి సారించాయని తెలంగాణా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కర్ణాటక రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ యం డి సమెల్ల,ఆర్ యస్ పాండేలు పేర్కొన్నారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల పనితీరు పరిశీలన తో పాటు స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను పరిశీలించేందుకు గాను కర్ణాటక ఆర్థిక సంఘం చైర్మన్ నారాయణ స్వామి,సభ్యులుయం.డి సమెల్ల,ఆర్ యస్ పాండే ఆధ్వర్యంలో ఆర్థిక సంఘం ప్రతినిధుల బృందం రాష్ట్రంలో పర్యటిస్తుంది.అందులో భాగంగా హైదరాబాద్ లోని ఎర్రమంజిల్ కాలనీ లోని రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యాలయంలో రెండు రాష్ట్రలకు చెందిన ప్రతినిధుల బృందం సమావేశమై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సభ్యులు సంకేపల్లి సుదీర్ రెడ్డి,మాలోతు నెహ్రూ నాయక్,యం రమేష్ లతో పాటు రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి స్మితా సబర్వాల్ లు పాల్గొన్నారు.అదే విధంగా కర్ణాటక రాష్ట్రం నుండి ఆ రాష్ట్ర చైర్మన్ నారాయణ స్వామి సభ్యులు యం.డి సమెల్ల, ఆర్ యస్ పాండే తదితరులు పాల్గొన్నారు.కర్ణాటక లో స్థానిక సంస్థల పని తీరును వివరించడంతో పాటు ఆర్థిక పరిపుష్టికి ఆ రాష్ట్రంలో తీసుకున్న నిర్ణయాలు కర్ణాటక ఆర్థిక సంఘము చైర్మన్ వివరించారు.అదే విదంగా తెలంగాణా లో స్థానిక సంస్థల పని తీరును తెలుసు కోవడం తో పాటు ఆర్థికంగా బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు విషదీకరించారు.ఇతర రాష్ట్రాలలో కుడా పర్యటించి రెండు రాష్ట్రాలలో స్థానిక సంస్థల పని తీరును మెరుగు పరిచేందుకు గాను తీసుకోవాల్సిన చర్యలను రెండు రాష్ట్రాల ప్రతినిధుల బృందం పరస్పరం చర్చించుకొని ఒక అవగాహన కు వచ్చారు.

# అయ్యన్న గంటా మాజీ మంత్రులుగానేనా ?





**అమరావతి జూన్ 12,( వార్త ప్రభ ప్రతినిధి):** చంద్రబాబు ముఖ్యమంత్రిగా 2014 నుంచి 2019 దాకా పాలిస్తే ఆ అయిదేళ్ళ పాటు మంత్రులుగా అధికారం చలాయించిన వారు చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు. ఈ ఇద్దరు నేతలే ఉమ్మడి విశాఖలో టీడీపీ రాజకీయాలను శాసించారు. గంటా కంటే ముందు అయ్యన్న అనేక పర్యాయాలు చంద్రబాబు కేబినెట్ లో మంత్రిగా వివిధ శాఖలు చూశారు. ఆయన ఎన్టీఆర్ మంత్రివర్గంలోనూ పనిచేశారు.అయ్యన్న తన రాజకీయ జీవితంలో పది సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే ఏడు సార్లు గెలిచారు. ఆరుసార్లు మంత్రిగా వివిధ శాఖలు చూశారు. ఇక గంటా శ్రీనివాసరావు తన రాజకీయ జీవితంలో అయిదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన రెండు సార్లు మంత్రిగా పనిచేశారు. తొలిసారిగా కాంగ్రెస్ నుంచి మంత్రిగా రెండేళ్ల పాటు పనిచేసిన గంటా టీడీపీ హయాంలో మరో అయిదేళ్ల పాటు చేశారు.ఇలా ఏళ్ళ తరబడి మంత్రులు అయినా ఈ ఇద్దరికీ చంద్రబాబు విరామం ఇచ్చారు. ఎమ్మెల్యేలుగా వారికే టికెట్లు ఇచ్చి గెలిపించుకున్న బాబు మంత్రి పదవుల విషయంలో మాత్రం పక్కన పెట్టారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో మొత్తం 15 మంది ఎమ్మెల్యేలు ఉంటే ఒకే ఒక్క మంత్రి పదవిని ఇచ్చారు. అది కూడా వంగలపూడి అనితకు ఇచ్చారు. ఆమె 2014లో రాజకీయ ఎంట్రీ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిస్తే 2024లో మరోసారి ఎమ్మెల్యే అయ్యారు.ఇక విశాఖ జిల్లాలో మంత్రి పదవుల మీద ఆశలు పెట్టుకున్న వారి జాబితా చాలా పెద్దదే. ఏపీలోనే అత్యధిక మెజారిటీతో గెలిచిన పల్లా శ్రీనివాస్ తప్పకుండా మంత్రి అవుతాను అనుకున్నారు. అలాగే గవర సామాజిక వర్గానికి చెందిన కొణతాల రామకృష్ణ తకు మంత్రి పదవి తప్పకుండా వస్తుంది అని తలచారు. పెందుర్తి నుంచి జనసేన తరఫున పోటీ చేసి 81 వేల భారీ మెజారిటీతో గెలిచిన పంచకర్ల రమేష్ బాబు కూడా మంత్రి పదవి కోసం ఎదురు చూశారు.అంతే కాదు పెందుర్తి టికెట్ కోసం చూసి చివరి నిముషంలో మాడుగులకు షిఫ్ట్ అయి భారీ మెజారిటీతో గెలిచిన మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి కూడా మంత్రి పదవిని గట్టిగా కోరుకున్నారు. వైసీపీ నుంచి జనసేనలోకి జంప్ చేసి ఎమ్మెల్యే అయిన వంశీ క్రిష్ణ శ్రీనివాస్ తో పాటు యలమంచిలి నుంచి జనసేన తరఫున గెలిచిన సుందరపు విజయకుమార్, అలాగే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విశాఖ తూర్పు నుంచి గెలిచిన వెలగపూడి రామక్రిష్ణబాబు, విశాఖ పశ్చిమంలో హ్యాట్రిక్ కొట్టిన టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గణబాబు కూడా మంత్రి పదవుల కోసం ఎంతో ఆశపడ్డారు.కానీ చంద్రబాబు మార్క్ మంత్రివర్గం కూర్పు అందరి ఆశల మీద నీళ్ళు చల్లేసింది అని చెప్పాలి. దాంతో పాటుగా అతి పెద్ద ఉమ్మడి జిల్లా విశాఖకు ఒకే ఒక మంత్రి పదవిని కేటాయించటం పట్ల కూటమి లో అసంతృప్తి కనిపిస్తోంది. విస్తరణలో చాన్స్ అనుకున్నా ఒకే ఒక్క మంత్రి పదవి ఖాళీ తప్ప లేదు. ఈ మంత్రివర్గం కనీసంగా రెండున్నరేళ్ళు పనిచేసినా ఆ రోజుకు జరిగే మార్పు చేర్పులలో రాజేవరో మంత్రెవరో అని వైరాగ్యం ప్రదర్శిస్తున్నారు. మొత్తానికి చూతే మంత్రి పదవీత్యాగం మాత్రం చాలా మందిని కుదురుగా ఉండనీయడం లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మంత్రి కాకపోవడం అయ్యన్నకు గంటాకు ఇదే ఫస్ట్ టైం అని అంటున్నారు. సో వారు అనుచరుల బాధ కూడా వర్ణనాతీతంగా ఉంది అంటున్నారు.

# ఎం సెట్, అగ్రికల్చర్ పరీక్షా ఫలితాలలో మంగళ్ విద్యాలయ విద్యార్థుల విజయ కేతనం



MOGILIREDDYGARI MOHITH REI

**తిరుపతి,జూన్ 12,( వార్త ప్రభ ప్రతినిధి)::** 2024 ఎం సెట్ , అగ్రికల్చర్ పరీక్షా ఫలితాలలో విద్యార్థులు అధిక మార్కులు సాధించి విద్యాలయ ఘనకీర్తిని చాటారు. ఎం సెట్ పరీక్షలో యమ్.మోహిత్ రెడ్డి 2575 ర్యాంకు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచాడు. తదుపరి బి.కార్తికేయ రెడ్డి 3404 ర్యాంకు ,బి.పణీంద్ర కుమార్ 3985 ర్యాంకు, యస్.హేమ ప్రియ 7171 ర్యాంకు, పి.ప్రీతి 7701 ర్యాంకు,పి.లహరి 7831 ర్యాంకు , ఎ వర్షిత 11173 ర్యాంకు, ఇ.హరిబాబు రెడ్డి 14488 ర్యాంకులు సాధించారు. అగ్రికల్చర్ పరీక్షలో వి.లక్ష్మీ 3667 ర్యాంకు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది.తదుపరి యమ్.జాస్మిత 9584 ర్యాంకుతో రెండవ స్థానంలో నిలిచి పాఠశాల ఘన కీర్తిని చాటారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులను, తల్లిదండ్రులను,ఉపాధ్యాయ బృందాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు గల్లా రామచంద్ర నాయుడు అభినందించారు.



BATHALA PANEENDRA KUMAR



BATTU KARTHIKEYA REDDY

# బీజేపీకి వైసీపీ అవసరంపై విజయసాయి ఆసక్తికర వ్యాఖ్యలు!



**అమరావతి జూన్ 12,( వార్త ప్రభ ప్రతినిధి):**ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం జరిగిన దాడుల ఘటనలపై వైసీపీ సీరియస్ గా రియాక్ట్ అవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే గవర్నర్ కు ఫిర్యాదు చేయడంతోపాటు న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఇదే సమయంలో తాజాగా రాష్ట్రపతికీ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వైసీపీ నేతలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అవును... ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం జరిగిన దాడులపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేసింది వైసీపీ. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన వైసీపీ కీలక నేత, విజయసాయిరెడ్డి.. పార్లమెంట్ లో వైసీపీ బలంపై స్పందించారు. ఈ సందర్భంగా టీడీపీ - వైసీపీ లకు అటు లోక్ సభ, ఇటు రాజ్యసభ లో ఉన్న బలాలను వివరిస్తూ... బీజేపీకి వైసీపీతో ఉన్న అవసరంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు!ఇందులో భాగంగా... పార్లమెంటులో టీడీపీ కంటే వైసీపీ ఏమీ తక్కువకాదన్నట్లుగా చెప్పిన సాయిరెడ్డి... పార్లమెంట్ లో వైసీపీకి 15 మంది సభ్యులు ఉన్నారని వివరించారు. టీడీపీ 16 లోక్ సభ సీట్లుంటే... తమకు రాజ్యసభలో 11, లోక్ సభలో నాలుగు కలిపి మొత్తం 15 ఉన్నాయని అన్నారు. వైసీపీ రాష్ట్రంలో అధికారం కోల్పోయినప్పటికీ.. పార్లమెంట్ లో మాత్రం తమ బలం తగ్గలేదని అన్నారు.ఈ క్రమంలోనే... రాజ్యసభలో బిల్లుల ఆమోదానికి భారతీయ జనతాపార్టీకి.. వైసీపీ అవసరం ఉందని గుర్తించాలని.. రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం పార్లమెంట్ లో ఎన్డీయే ప్రవేశపెట్టే బిల్లులకు తమ మద్దతు ఉంటుందని అన్నారు.కాగా... గత ఎన్నికల్లో 22 ఎంపీ స్థానాలు ఉన్న వైసీపీ సభ్యుల ఓటు ద్వారా రాజ్యసభకు 11 మంది నామినేట్ అయిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో 4 ఎంపీ స్థానాలను గెలుచుకుంది. దీంతో... మొత్తంగా 15 మంది ఎంపీలు వైసీపీ కలిగి ఉంది. ఇక ఇటీవల జరిగిన ఎన్నికల్లో టీడీపీ 16 ఎంపీ స్థానాలు గెలుచుకోగా.. 3 బీజేపీ, 2 జనసేన గెలుచుకున్న సంగతి తెలిసిందే.

# లైంగిక వేధింపుల కేసులో యడియూరప్పకు నోటీసులు

**బెంగుళూరు** మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే అభియోగాలపై కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత యడియూరప్పకు సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ (పోక్సో) కేసుకు సంబంధించి విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. 17 ఏళ్ల మైనర్ బాలికపై యడియూరప్ప లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఈ ఏడాది కేసు నమోదైంది.చీటింగ్ కేసులో సాయం కోసం ఫిబ్రవరి 2న యడియూరప్ప సాయం కోసం వెళ్లిన సందర్భంలో తన కూతురిపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు బాలిక తల్లి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతోయడియూరప్పపై పోక్సో యాక్ట్తో పాటు ఐపీసీలోని సెక్షన్ 354(ఏ) కింద లైంగిక వేధింపుల కేసు నమోదైంది.యడియూరప్ప తన న్యాయవాదుల ద్వారా సీఐడీ ముందు హాజరు కావడానికి ఒక వారం పొడగింపు కావాలని అభ్యర్థించారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలో ఉన్నారు. ఇప్పటికే విచారణ బృందం ఆయనను మూడుసార్లు విచారించింది, ప్రస్తుతం ఆయన నాలుగోసారి విచారణకు హాజరుకావాల్సి ఉంది.సదాశివనగర్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసును తదుపరి విచారణ కోసం సీఐడీకి బదిలీ చేశారు. 81 ఏళ్ల యడియూరప్ప కర్ణాటక బీజేపీలో సీనియర్ నేత. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 2008-2011 మధ్య, 2018లో కొంత కాలం, మళ్లీ జూలై 2019-2021 వరకు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2021లో రాజీనామా చేశారు.



# ప్రమాణ స్వీకారనకి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



**కృత్తివెన్ను,జూన్ 12 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న కొణిదల పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారోత్సవానికి కృత్తివెన్ను మండలం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లారు. అందరూ భావించినట్లుగానే రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, ప్రజల ఆకాంక్షల మేరకు పాలన కొనసాగేలా ఉమ్మడి పార్టీలు ముందుకు దూసుకుపోతాయని, సుస్థిర పాలనకై నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న ముఖ్యమంత్రిని మరియు జనసేన,బిజెపి మంత్రులు అందరికీ పూర్తి మద్దతు ఇచ్చే క్రమంలో, వారందరికీ అభినందనలు తెలిపే క్రమంలో మేము సైతం అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, నిడమర్రు మాజీ సర్పంచ్ బస్వాని బంగార్రాజు, మాజీ జల సంఘం అధ్యక్షుడు బొర్రా ఏడుకొండలు, ఎలికట్ల బాలకృష్ణ, బొర్రా సత్యనారాయణ తదితరులు బయలుదేరి వెళ్లారు.

# బాపులపాడు లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని వీక్షించేందుకు బారీ స్క్రీన్ ఏర్పాటు



**హనుమాన్ జంక్షన్,జూన్ 12 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన బాపులపాడు లో హనుమాన్ జంక్షన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని వీక్షించేందుకు బారీ LED స్క్రీన్ ను బాపులపాడు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ బారీ స్క్రీన్ ను పంచాయతీ ఇఓ ప్రసాద్ ఇతర సిబ్బంది పర్యవేక్షించారు. బాపులపాడు ఎం డి ఓ కె. రత్న కుమారి ఇతర అధికారులు పాల్గొన్నారు. వందలాదిమంది స్థానికులు పాల్గొని ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని వీక్షించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు ను కలిసిన "పిల్లి" దంపతులు..



**కాకినాడ రూరల్,జూన్ 12 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా నాలుగవ సారి ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడును ఉండవల్లి లోని వారి స్వగృహమునందు కాకినాడ రూరల్ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు "పిల్లి" దంపతులను అభినందించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంలో మీ యొక్క కృషి అమోఘమైనదని కొనియాడారు.

# జగన్ ముద్ర తొలిగించేలా కొత్త ప్రభుత్వం తొలి నిర్ణయం..!!



**విజయవాడ, జూన్ 12 (వార్తాప్రభ) :** ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరింది. 25 మంది మంత్రులతో కలిసి చంద్రబాబు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసారు. ఎన్నికల్లో వైసీపీ ఓటమ తరువాత కొత్త ప్రబుత్వం బాధ్యతలకు ముందే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పుడు ప్రమాణ స్వీకారం పూర్తి కావటంతో అధికారికంగా అమలుకు సిద్దం అవుతోంది. ఇక..మంత్రుల శాఖలను ప్రకటించిన తరువాత పూర్తి స్థాయి పాలన ప్రారంభం కానుంది. జగన్ ప్రచారం కోసం తీసుకున్న నిర్ణయాల్లో మార్పులు చేస్తున్నారు. ఏపీలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైంది. పాఠశాలలు తిరిగి ప్రారంభం అవుతున్నాయి. జగన్ ప్రభుత్వంలో ప్రతీ ఏటా విద్యా కానుకతో పాటుగా ప్రతీ రోజు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేవారు. అప్పటి వరకు ఉన్న ఈ పథకంలో కొన్ని మార్పులు చేసారు. ఉదయం బడికి వచ్చిన విద్యార్థులకు రాగిజావ, మధ్యాహ్నం నిర్దేశిత మెనూతో సిద్దం చేసిన భోజనం..విద్యార్థులకు చిక్కీలు అందించే వారు. ఆ చిక్కీల పైన జగన్ ఫొటోలతో ఉన్న కవర్ తో విద్యార్థులు అందిస్తూ వచ్చారు. ఇప్పుడు తిరిగి పాఠశాలలు ప్రారంభం కావటంతో విద్యా కానుకను గత ప్రభుత్వంలో సిద్దం చేయటంతో..యధావిధిగా అమలు చేయాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో బడులకు చిక్కీలతో పాటుగా కోడిగుడ్లు, రాగిపిండి సరఫరా చేస్తున్నారు. గతంలో చిక్కీల పై జగన్ ఫొటో కవర్లను ఏర్పాటు చేయగా..ప్రస్తుతం వాటిని తొలించారు. వాటి స్థానంలో రాజముద్రతో కవర్లు రూపించారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని గోరుముద్దగా మార్పు చేసారు. అదే విధంగా.. ప్రతీ ఏటా జగన్ ప్రభుత్వ హయాంలో అమ్మఒడి అమలు చేసేవారు. తాము అధికారంలోకి వస్తే అమ్మకు వందనం పేరుతో ప్రతీ ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ అమ్మకు వందనం కింద రూ 15 వేలు చొప్పున అందిస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు. దీంతో..ఇప్పుడు కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావటంతో గత ప్రభుత్వ హాయంలో ప్రచారం కోసం తీసుకున్న నిర్ణయాల్లో మార్పులు చేస్తోంది.

# చంద్రబాబు క్యాబినెట్ లో ఈ ముగ్గురూ వెరీ స్పెషల్!!



**విజయవాడ, జూన్ 12 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడింది. ఏపీ సీఎంగా చంద్రబాబుతో పాటు మొత్తం 24మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక వీరిలో 17మంది తొలిసారి మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మొత్తం మంత్రివర్గంలో ముగ్గురు మహిళలకు అవకాశం దక్కింది. అయితే ఈ ముగ్గురు తెలుగు దేశం పార్టీకి చెందిన వారే కావడం ఒక విశేషం కాగా, ఈ ముగ్గురు కూడా తొలిసారి మంత్రులుగా అవకాశం దక్కించుకోవడం వెరీ స్పెషల్. మంత్రి వర్గంలో వంగలపూడి అనితకు స్థానం ఇక మహిళా మంత్రులుగా అవకాశం దక్కించుకున్న వారి వివరాల్లోకి వెళితే మాజీ ఎమ్మెల్యే, టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత 2014 ఎన్నికలలో పాయకరావుపేట నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వంగలపూడి అనిత 2018లో టిటిడి బోర్డు సభ్యురాలుగా పనిచేశారు. 2019 ఎన్నికలలో కొవ్వూరు ఎమ్మెల్యేగా పోటీ చేసి వైసిపి నేత తానేటి వనిత చేతిలో ఓటమి పాలయ్యారు. ఎస్సీ సామాజిక వర్గం నుండి అనితకు అవకాశం ఆపై 2021లో తెలుగు మహిళా అధ్యక్షురాలుగా నియమితురాలై గత ప్రభుత్వంతో పెద్ద ఎత్తున పోరాటమే చేశారు .ఇక ప్రస్తుతం మళ్ళీ పాయకరావుపేట ఎమ్మెల్యేగా కంబాల జోగులు పై 43,727 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. నేడు ఏపీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వంగలపూడి అనితకు సామాజిక సమీకరణాలలో భాగంగా మంత్రివర్గంలో స్థానం దక్కింది. గుమ్మడి సంధ్యారాణికి ఎస్టీ సామాజికవర్గం నుండి అవకాశం మరో మహిళా మంత్రి గుమ్మడి సంధ్యారాణి 1999 లో కాంగ్రెస్ పార్టీ నుండి సాలూరు ఎమ్మెల్యేగా పోటీ చేసి టిడిపి అభ్యర్థి రాజేంద్ర ప్రతాప్ భంజ్ దేవ్ చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరి 2009 ఎన్నికల్లో సాలూరు నియోజకవర్గం నుండి పీడిక రాజన్న దొర చేతిలో ఓడిపోయారు. ఆపై 2015లో శాసనమండలి సభ్యురాలుగా ఎన్నికై 2021 వరకు పనిచేశారు. గిరిజన సామాజిక వర్గం నుండి మంత్రిగా గుమ్మడి సంధ్యారాణి 2020 నుండి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలిగా పని చేస్తున్న ఆమె ప్రస్తుత ఎన్నికలలో మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొరను ఓడించి మంత్రి స్థానాన్ని దక్కించుకున్నారు. సామాజిక సమీకరణాలలో సామాజిక సమీకరణాలలో గిరిజన సామాజిక వర్గం నుండి ఆమెకి మంత్రి పదవి దక్కింది. ఎస్ సవిత బీసీ సామాజిక వర్గం నుండి మంత్రిగా ఇక కురుబ సామాజిక వర్గానికి చెందిన ఎస్ సవిత పెనుగొండ ఎమ్మెల్యేగా మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ మీద తొలిసారి విజయం సాధించారు. బీసీ సామాజిక సమీకరణలో భాగంగా ఎస్ సవితకు మంత్రివర్గంలో స్థానం దక్కింది.చంద్రబాబు సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకునే వీరికి అవకాశం కల్పించారు.

# వైసీపీ టార్గెట్ గా చంద్రబాబు మరో కీలక నిర్ణయం..! ఇక చుక్కలే...

**విజయవాడ, జూన్ 12 (వార్తాప్రభ) :** ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయంతో ఇవాళ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఎన్నికల ప్రచారంలో భాగంగా గత ఐదేళ్ల వైసీపీ పాలనపై ఇరువురు నేతలు నిప్పులు చెరిగారు. ముఖ్యంగా వైసీపీ పాలనలో జరిగిన విధ్వంసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అడిగారు. ప్రజలు కూడా దీనికి సానుకూలంగా స్పందించి వీరికి ఓటేశారు. దీంతో ఇప్పుడు చంద్రబాబు మరో అడుగు వేయబోతున్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో జరిగిన విధ్వంసాలపై ఇక శ్వేతపత్రాలు విడుదల చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు శాఖల వారీగా శ్వేతపత్రాల విడుదల కోసం రిపోర్టులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రతీ శాఖలోనూ వైసీపీ పాలన వల్ల కలిగిన నష్టాన్ని అంకెలతో ఈ శ్వేతపత్రాలు ఉండబోతున్నాయి. వీటిని జనంలోకి తీసుకెళ్లి వాస్తవాలు వివరించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఆర్థిక వ్యవహారాలతో పాటు ఇసుక, మద్యం వంటి అంశాల్లో వైసీపీ ప్రభుత్వం తీవ్ర అక్రమాలకు పాల్పడిందని టీడీపీ, జనసేన ఎప్పటి నుంచో ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా భారీ ఎత్తున అప్పులు తీసుకురావడం, సర్పంచ్ లకు ఇవ్వాల్సిన ఆర్థిక సంఘం నిధుల్ని పథకాలకు మళ్లించేయడం, ముఖ్యమైన శాఖల్లో కేటాయింపులు తగ్గించేయడం వంటి చర్యల ద్వారా వైసీపీ సర్కార్ విధ్వంసానికి పాల్పడినట్లు కూటమి నేతలు భావిస్తున్నారు. దీంతో పాటు అమరావతికి కూడా వైసీపీ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని సైతం లెక్కలతో సహా శ్వేతపత్రాల్లో వివరించేందుకు సిద్ధమవుతున్నారు.

# ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి తిరుపతికి వచ్చిన చంద్రబాబు

● ఘన స్వాగతం పలికిన చంద్రగిరి ఎమ్మెల్యే పులిర్తి నాని



**తిరుపతి,జూన్ 12 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం అనంతరం తొలిసారిగా తిరుమల శ్రీవారి దర్శనార్థం రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. 4వ సారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట తిరుమలకు చేరుకున్నారు.

# మెగా డీఎస్సీపైనే సీఎం చంద్రబాబు తొలి సంతకం?

**విజయవాడ, జూన్ 12 (వార్తాప్రభ) :** నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన చంద్రబాబు డీఎస్సీపైనే తొలి సంతకం చేయనున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే 'టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే నా తొలి సంతకం మెగా డీఎస్సీపైనే' అని ఎన్నికల ప్రచారంలో టీడీపీ అధినేత హా మీ ఇచ్చారు. దీంతో పాటు ల్యాండ్ టైటిలి ంగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం చేస్తా రని సమాచారం. ఇక పెన్షన్ ను రూ. 4 వేలకు పెంచుతూ మూడో సంతకం చేస్తారట. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగో సంతకం, స్కిల్ సెన్సెస్ పై ఐదో సంతకం చేస్తారని తెలుస్తోంది.

# మొదటి 6 నెలల్లో చంద్రబాబు టార్గెట్... అది ఫినిష్?



**విజయవాడ, జూన్ 12 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. చంద్రబాబుతో పాటు మంత్రిగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ , నాదెండ్ల మనోహర్, నారా లోకేష్, కందుల దుర్గేష్, మండిపల్లి రాంప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, వాసంపట్టి సుభాస్ పలువురు మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ప్రధానమంత్రి మోడీని.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి పవన్ కల్యాణ్ శాలువా కప్పి జ్ఞాపికను బహుకరించారు. తెలుగుదేశం పార్టీ కూటమిని చంద్రబాబునాయుడు అత్యంత మెజారిటీతో గెలిపించారు. అందుకు కారణం మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలే అని ఆయన భావిస్తున్నారు. మొదటి ఆరునెలల్లో ఎటువంటి పనులు పెట్టుకోకుండా వీటిని పూర్తిచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం కూటమి మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ ను ఆరునెలల్లోపు అమలు చేయనున్నారు. దీనికి సంబంధించిన వార్త సామాజిక మాధ్యమాల్లో వైరలవుతోంది. 1. యువతకు ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు (వారికి రూ.3వేల నిరుద్యోగ భృతి) 2. పాఠశాలకు వెళ్లే విద్యార్థినికి ఏటా రూ.15వేలు 3. ప్రతి రైతులకు వ్యవసాయం చేయడానికి పెట్టుబడి కింద ఏటా రూ.20వేల నగదు 4. ప్రతి ఇంటికి ఏడాదిలో ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు 5. ప్రతి మహిళకు నెలకు రూ.1500 6. మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తెలంగాణలో ఇప్పటికే ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతోంది. బస్సులు కిక్కిరిసి నడుస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడినుంచి ఎక్కడికైనా బస్సులో మహిళలు తమ ఆధార్ కార్డు చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. ఏపీలో కూడా మహిళలు అలాగే ప్రయాణం చేయబోతున్నారు. ఆధార్ కార్డు (ఏపీలోని అడ్రస్ ఉండాలి) చూపించి ఉచిత ప్రయాణం చేయడంద్వారా తమ ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకుంటారని భావిస్తున్నారు.

# టీటీడీ పీఆర్ ఓగా నీలిమ



**తిరుపతి,జూన్ 12 (వార్తాప్రభ) :** టీటీడీ పీఆర్ ఓగా నీలిమ టీటీడీ పరిపాలనా భవనంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పీఆర్ఓ గా పనిచేస్తున్న టి. రవికి నాలుగు నెలల క్రితం సీపీఆర్ గా ఉద్యో గోన్నతి లభించడంతో ఆ స్థానంలో నీలిమ పీఆర్ఎగా బాధ్యతలు చేపట్టారు. నూతన పీఆర్ఎకు పలువురు జర్నలిస్టులు, ఉద్యోగులు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# తిన్న తర్వాత గుండెల్లో మంటగా ఉంటుందా.. వీటిని తాగండి..






వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు







కొంతమందికి తిన్న వెంటనే కడుపులో, ఛాతీలో మంటగా ఉంటుంది. మీకు ఇలాంటి సమస్యలుంటే కొన్ని ఇంటి చిట్కాలు ఫాలో అవ్వడం.కొంతమందికి తిన్న వెంటనే గుండెల్లో మంటగా ఉంటుంది. గొంతు, ఛాతీ నొప్పిగా, మండినట్లుగా ఉంటుంది. దీనికి ముఖ్య కారణం అసిడిటీ. ఇది కడుపులోని గ్యాస్ట్రిక్ గ్రంథి నుండి అధిక యాసిడ్ స్రావం వల్ల వస్తుంది.

**కడుపు నొప్పికి కారణాలు..** ఆమ్లత్వం కారణంగా కడుపులో చికాకు ఉంటుంది. దీనికి కారణాలు.. ఎక్కువసేపు ఆకలితో ఉండడం. టీ, కాఫీలు తాగడం, నూనె, మసాలా ఫుడ్స్ తినడం, ధూమపానం, మద్యం తీసుకోవడం. దీని వల్ల అసిడిటీ పెరిగి కడుపు నొప్పి వస్తుంది. ఈ సమస్య నుండి రిలీఫ్ అవ్వాలంటే ఏం చేయాలంటే..

**అల్లం..** అల్లం రసం తక్కువ మొత్తంలో తీసుకుంటే ఆహారం జీర్ణమవుతుంది. ఇది కడుపులో మంట నుండి ఉపశమనం అవుతుంది. మీరు అల్లం టీని తాగొచ్చు.

**నిమ్మరసం..** ఓ గ్లాసు గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయ రసం, ఓ చెంచా తేనె కలపండి. దీనిని తాగితే కడుపులో ఉత్పత్తి అయ్యే యాసిడ్ తగ్గుతుంది.

**సోంపు..** సోంపు తిన్నా కూడా కడుపులో చల్లగా ఉంటుంది. తిన్న తర్వాత కాస్తా సోంపుని నమిలి తినండి. లేదా నీటిలో మరిగించి తీసుకోండి. రాత్రి నీటిలో సోంపు వేసి నానబెట్టి ఉదయాన్నే తాగాలి. సోంపు బదులు జీలకర్ర కూడా వాడొచ్చు.

**చల్లని పాలు..** చల్లని పాలు తీసుకుంటే కూడా కడుపులో ఇబ్బంది తగ్గుతుంది. చక్కెర కలపని ఓ గ్లాసు చల్లని పాలు తాగాలి. రాత్రి పడుకునే ముందు తాగితే రిజల్ట్ ఉంటుంది.

**మజ్జిగ..** మజ్జిగ కడుపుని చల్లగా చేస్తుంది. ఓ గ్లాసు మజ్జిగలో కొద్దిగా నల్ల ఉప్పు, వేయించిన జీలకర్ర పొడి కలిపి తాగండి. దీని వల్ల కడుపులోని ఆమ్లత్వం తగ్గుతుంది.

**తులసి..** కొన్ని తులసి ఆకులని నమిలి తీసుకోవడం వల్ల గుండెల్లో మంట నుండి ఉపశమనంగా ఉంటుంది. దీనిని నీటిలో వేసి మరిగించొచ్చు. లేదా టీలా చేసుకుని తాగొచ్చు.







## ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలికిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు



**గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** ప్రధాని నరేంద్ర మోడీకి బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకరానికి వచ్చిన సందర్భంగా గన్నవరం ఎయిర్‌పోర్టులో బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు స్వాగతం పలికి.. అయనకు పుష్పగుచ్చం అందజేశారు. అయన వెంట బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి మోదీ కి స్వాగతం పలికిన జనసేన పార్టీ గుడివాడ ఇంఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్



**గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** బుధవారం విజయవాడలో జరిగిన నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నరేంద్ర మోడీకి గన్నవరం విమానాశ్రయంలో జనసేన పార్టీ తరఫున గుడివాడ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్ స్వాగతం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మీడియా తో మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరియు పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ లకు ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే గుడివాడ నియోజకవర్గం నుంచి అద్భుత విజయం సాధించిన వెనిగండ్ల రాము, మచిలీపట్నం పార్లమెంటు నుండి గెలుపొందిన వల్లభనేని బాలశౌరీ లకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం

- సందర్భంగా గుడివాడ లో టీడీపీ నేతల సంబరాలు
- రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి : మాజీ ఎమ్మెల్యే రావి..
- టీడీపీ బి.సి.సెల్ నేతల సారధ్యంలో క్షీరాభిషేకాలు, కేక్ కటింగ్‌లు..





**గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** ఏపీ సీఎం గా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతో గుడివాడలో టిడిపి నాయకులు సంబరాలు నిర్వహించారు. మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ముబారక్ సెంటర్లో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర్ రావు పాల్గొని చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకాలు నిర్వహిస్తూ... విజయోత్సవ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా టపాసులు పేలుస్తూ యువత సందడి చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతో వెంటి లెటర్ పై ఉన్న రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జబీన్, షేక్ ఇబ్రాహీం, మొహ్మద్ రఫీ, షేక్ కరీముల్ల, షేక్ రబ్బానీ, మౌలాలీ, పట్టపు చిన్న, దాసు, బాజీ, అజ్మతుల్ల, మొబీన్, పైడి కోటేశ్వరరావు, చాన, బాజీ, భాషా, అన్వర్, సత్తార్, సలీం, మున్న, రియాజ్, ఆయుభ, మరియు నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

**ఏపీ క్యాబినెట్ లో బీసీలకు అగ్రపాధ్యాన్యత నివ్వడం సంతోషకరం : బి.సీ సెల్ నేతలు**

టిడిపి బీసీ సెల్ ఆధ్వర్యంలో నెహ్రూ చౌక్ సెంటర్లో జరిగిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో బీసీ సంఘీయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి బీసీ సెల్ నేతలు క్షిరాభిషేకలు నిర్వహించారు. అనంతరం బీసీ సెల్ నేతలు వీర్ల వెంకటేశ్వరరావు మరియు లోయ శివాజీ తదితరులతో కలిసి సంఘ నాయకుడు దారం నరసింహారావు విజయోత్సవ కేక్ కట్ చేశారు. మంత్రివర్గంలో బీసీలకు అగ్ర ప్రాధాన్యత ఇవ్వడమే కాక.. ఉమ్మడి కృష్ణా జిల్లాలో కేటాయించిన రెండు మంత్రి పదవులు బీసీలకు కేటాయించడం సంతోషకరమని ఈ సందర్భంగా దారం నరసింహారావు వర్షం వ్యక్తం చేశారు. టిడిపి అంటే బీసీల పార్టీ అని మరోసారి ఢంకా బజాయించి చంద్రబాబు చాటి చెప్పారని నరసింహారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు కొలుసు రాజా, గొర్ల శ్రీలక్ష్మి, లోయ విజయ్, కర్నాటి రాంబాబు, కొలుసు మునిలి, బోయిన రాజా, తోట శ్యామలరావు, తుమ్మ రమేష్, మసిముక్కు గోపాలకృష్ణ, బి.నాగరాజు, ఫణీ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రమాణ స్వీకారం.. ఎల్ఈడీ స్క్రీన్‌లపై వీక్షించిన మల్లాయిపాలెం గ్రామస్తులు..



**గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** ఏపీ సీఎంగా టిడిపి అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడంతో టిడిపి నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని తిలకించారు. కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గం రూరల్ మండల పరిధిలోని మల్లాయిపాలెం పంచాయతీ మరియు పార్టీ నాయకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ పై టీడీపీ అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీ కార్యదర్శి వ హరికృష్ణ, వి.ఆర్.ఓ., మరియు గ్రామ పార్టీ నాయకులు షేక్ నూర్‌మహ్మద్, సర్దార్ బేగ్, సమ్మెట బాలాజీ, యార్లగడ్డ గోపాలకృష్ణ, ఉంగరాల .., ఎండి ఇస్సాక్ తదితరులు వీక్షించిన వారీలో ఉన్నారు.



గన్నవరం కీసరపల్లి సమీపంలోని ఐటీ పార్కు వద్ద జరిగే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, మంత్రులు ప్రమాణ స్వీకార మహోత్సవానికి బుధవారం ఉదయం బై పాస్ రోడ్ లోని ఆఫీసు నుండి గుడివాడ నియోజకవర్గ ఎమ్మెల్యే విజేత వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ప్రత్యేక బస్సులు, ఇతర వాహనాల్లో గుడివాడ పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మచిలీపట్నం పార్లమెంట్ మహిళా నాయకురాలు మాదాల సునీత, బంటు రోజ మణీ, సత్యవతి, పద్మ (జనసేన) లు వార్డు నాయకులు మద్దుకూరి ప్రభాకర్, మెరుగుమాల రంగారావు తదితరులు తరలివెళ్ళారు.
–గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) :

# పదేళ్ల నిరీక్షణకు ఫలితం

- అసెంబ్లీ గేటు తాకనీయ బోమన్న వారికి అదిరిపోయే రిప్లై..

**అమరావతి,జూన్ 12 (వార్తాప్రభ) :** కొడితే ఏనుగు కుంభ స్థలాన్నే కొట్టాలంటారు.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అదే చేశారు. తొలిసారిగా ఎమ్మెల్యేగా విజయం సాధించిన పవన్ కళ్యాణ్.. నేడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనకు డిప్యూటీ సీఎం ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేగా అసెంబ్లీ గేటు తాకనీయ బోమన్న వారికి ఓ రేంజ్ సమాధానమిది. ఏకంగా డిప్యూటీ సీఎం గానే అసెంబ్లీలో పవన్ కళ్యాణ్ అడుగు పెట్ట బోతున్నారు. వాస్తవానికి ఆయన విజయం కూడా ఓ అద్భుతమే. 70 వేలకు పైగా మెజారిటీతో పిఠాపురం నుంచి విజయం సాధించారు. ఇంత మెజారిటీ అంటే మాటలు కాదు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలవరంటూ వైసీపీ నేతలు నానా రచ్చ చేశారు. తను మాత్రమే కాదు. తన పార్టీ తరుపున బరిలో నిలిచిన వారందరినీ గెలిపించుకున్నారు. పదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉన్న పవన్ కళ్యాణ్ ను ఏపీ ప్రజలు పూర్తిగా నమ్మారు.. సినిమాల ద్వారా వచ్చిన డబ్బును రైతులకు సాయంగా ఇచ్చారు. 2019లో రెండు చోట్ల పోటీ చేసి ఓడినా కూడా పవన్ కళ్యాణ్ ఏపీని వీడలేదు.. ప్రజలకు ఎప్పటికప్పుడు అండగా నిలిచారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జైలు పాలైనప్పుడు ఆ పార్టీకి అండగా నిలిచారు.

**ప్రమాణ స్వీకారం వేళ ఆసక్తికర పరిణామం : పీఎం మోదీకి పవన్ కళ్యాణ్ కీలక రిక్వెస్ట్**

ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ కూటమి భారీ ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బుధవారం (జూన్ 12న) ప్రమాణం చేశారు. అలాగే ఈ ఎన్నికల్లో జనసేన పోటీ చేసిన అన్ని స్థానాల్లో



విజయకేతనం ఎగుర వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జన సేనాని పిఠాపురం ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈ రోజు పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ నేపథ్యంలో ప్రమాణ స్వీకారం తర్వాత వెళ్ళిపోతున్న ప్రధాని మోదీకి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఓ రిక్వెస్ట్ చేశారు. అన్నయ్య చిరంజీవి కలుస్తారని పవన్ కళ్యాణ్ కోరగా ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా చిరు దగ్గరకు వెళ్లారు.. మెగా బ్రదర్స్‌ను దగ్గరకు తీసుకుని హత్తుకున్నారు. వారితో ప్రజలకు అభివాదం చేయించి ఇద్దరినీ అభినందించారు. చిరంజీవి.. పవన్ కళ్యాణ్ గడ్డాన్ని పట్టుకుని ప్రధాని మోదీ ముందు తన తమ్ముడిని అభినందిస్తుండగా రామ్ చరణ్ ఎమోషనల్ అయ్యారు..

## ప్రమాణ స్వీకారం వేళ పవర్ స్టార్ అభిమానులకు డబుల్ ధమాకా!

- ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పవన్ ప్రమాణం
- కంగ్రాట్స్ తెలుపుతూ 'ఉస్తాద్ భగత్‌సింగ్' నుంచి పోస్టర్ విడుదల
- పవర్ స్టార్, హరీశ్ శంకర్ కాంబోలో మూవీ




**వార్తాప్రభ సినిమా..**

ఏపీలోని కేసరపల్లిలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ నోటివెంట 'పవన్ కల్యాణ్ అనే నేను' మాట వినగానే సభా ప్రాంగణం దద్దరిల్లిపోయింది. ఈ మాట కోసం ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూసిన జనసేన సైనికులు, సినీ అభిమానుల కోరిక ఈరోజుతో నెరవేరింది. పవన్ కల్యాణ్ కు ఏపీ ఉప ముఖ్యమంత్రి పదవి దక్కిన విషయం తెలిసిందే. ఇక పవన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం యూనిట్ అదిరిపోయే పోస్టర్‌ను విడుదల చేసింది. పవర్ స్టార్, హరీశ్ శంకర్ కాంబోలో ఈ మూవీ తెరకెక్కుతోంది. ఈ చిత్రం నుంచి తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో పవన్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ లుక్‌లో అదరగొట్టేశాడనే చెప్పాలి. పోలీస్ యూనిఫాం వేసుకొని చేతిలో సుత్తి పట్టుకుని ఉన్న పవన్ స్టిల్ సింప్లీ సూపర్‌గా ఉంది. ఇక ఈ పోస్టర్‌లో 'సనాతన ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే' అనే క్యాప్షన్ కనిపించింది. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. పోస్టర్ చూసిన పవర్ స్టార్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, పవర్ స్టార్‌కు జోడీగా శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ మూవీపై భారీ అంచనాలు పెంచేశాయి.

## ఈ వారం రిలీజ్ అవుతున్న సినిమాలివే!

- ఈ నెల 14న వస్తున్న 'హరోం హర'
- సుధీర్ బాబు జోడీకట్టిన మాళవిక శర్మ
- యేవమ్ .. మహారాజపై అంచనాలు
- లైన్లోనే ఉన్న మరో రెండు సినిమాలు




ఈ శుక్రవారం .. 14వ తేదీన థియేటర్లలో దిగిపోతున్న సినిమాల సంఖ్య ఎక్కువగానే ఉంది. ఐదు సినిమాలు ఈ బరిలోకి దిగుతున్నాయి. ఆ జాబితాలో కాస్త బజ్ ఎక్కువగా ఉన్న సినిమాగా 'హరోం హర' కనిపిస్తోంది. సుధీర్ బాబు కథానాయకుడిగా నటించిన ఈ సినిమాకి జ్ఞానసాగర్ దర్శకత్వం వహించాడు. మాళవిక శర్మ కథానాయికగా నటించిన ఈ సినిమాపై అందరిలో ఆసక్తి ఉంది. ఇక రెండో స్థానంలో 'యేవం' ఆసక్తిని రేపుతోంది. చాందినీ చౌదరి ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సినిమాకి ప్రకాశ్ దంతులూరి దర్శకత్వం వహించాడు. ఈ సినిమాకి నిర్మాణ భాగస్వామిగా నవదీప్ ఉండటం విశేషం. అదే రోజున 'ఇంద్రాణి' .. అజయ్ ఘోష్ ప్రధాన పాత్రధారిగా 'మ్యూజిక్ షాప్ మూర్తి' సినిమాలు థియేటర్లకు రానున్నాయి. ఈ నాలుగు సినిమాలతో పాటు ఒక తమిళ అనువాదం కూడా ఆ రోజునే విడుదలవుతోంది .. ఆ సినిమా పేరే 'మహారాజ'. విజయ్ సేతుపతి కథానాయకుడిగా నటించిన ఈ సినిమాపై అంచనాలు ఉన్నాయి. నిథిలన్ స్వామినాథన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మమతా మోహన్ దాస్ .. అభిరామి ముఖ్యమైన పాత్రలలో కనిపించనున్నారు. ఈ ఐదు సినిమాలలో ఏది ఎక్కువగా ఆకట్టుకుంటుందనేది చూడాలి మరి.

## 'ఎన్‌బీకే 109' గ్లింప్స్ అదుర్స్.. వీర లెవల్లో బాలయ్య ఎంట్రీ!




నందమూరి బాలకృష్ణ- బాబి కాంబోలో తెరకెక్కుతున్న 'ఎన్‌బీకే 109' నుంచి మేకర్స్ తాజాగా అప్‌డేట్ ఇచ్చారు. నేడు (జూన్ 10) బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా వీడియో గ్లింప్స్ విడుదల చేశారు. జాలి, దయ పదాలకు అర్థం తెలియని ఓ అసురుడిగా బాలయ్య ఈ సినిమాలో కనిపించనున్నట్లు గ్లింప్స్ చూస్తే అర్థమవుతోంది. ఇక గ్లింప్స్‌లో బాలకృష్ణ ఎంట్రీ వీర లెవల్లో చూపించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్, ఊర్వశీ రౌతేలా, చాందిని చౌదరీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సితారా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. కాగా, మ్యూజిక్ సంచలనం ఎస్ఎస్ తమన్ బాణీలు అందిస్తున్నారు. ఇదిలా ఉంచితే, బలయ్య బర్త్‌డే సందర్భంగా సినిమా టైటిల్, విడుదల తేదీ కూడా రివీల్ చేస్తారని అభిమానులు భావించినా మేకర్స్ వీటిపై క్లారిటీ ఇవ్వలేదు.

## గుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి సహకరించాలి..

- కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..





**గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి చేసారు. బుధవారం కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు చంద్రశేఖర్ కు రాము శుభాకాంక్షలు తెలిపారు. గుడివాడ నియోజకవర్గంలో అఖండ మెజారిటీతో విజయం సాధించిన వెనిగండ్ల రామును ఆలింగనం చేసుకుంటూ.. కేంద్ర మంత్రి చంద్రశేఖర్ ఆత్మీయ అభినందనలు తెలిపారు. చంద్రశేఖర్ తో సమావేశమైన రాము గుడివాడ స్థితిగతులను కేంద్రమంత్రి చంద్రశేఖర్ కు వివరించారు. ఈ క్రమంలో గుడివాడ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే రాముకు కేంద్ర మంత్రి చంద్రశేఖర్ హామీ ఇవ్వగా.. చంద్రశేఖర్ కు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే ధ్యేయంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గుడివాడ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ మేరకు నేను ఆల్రెడీ యాక్షన్ ప్లాన్ లోకి దిగిపోయానని తెలియజేసారు. ఏడాదిలో తన మార్కు అభివృద్ధి ఏంటో గుడివాడ ప్రజలకు ప్రోగ్రెస్ తో సహా చూపిస్తానని స్పష్టం చేశారు. కావున గుడివాడ అభివృద్ధి మరియు ప్రజలకు మంచి చేయడంలో కులమత పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188